


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 22 మే 2025 12 పేజీలు


# "జనసంద్రం"లా మారిన "కొండగట్టు"





## - జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో మోగుతున్న కొండగట్టు..

## - నేడు హనుమాన్ జయంతి

**సూర్య మల్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు ముత్యంపేటలోని కొండగట్టు ఆంజనేయ స్వామి పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈ నెల 20న ప్రారంభమయ్యాయి. కాగా మొదటిరోజు భక్తులు దర్శనం చేసుకున్నప్పటికీ రెండో రోజు బుధవారం వేల సంఖ్యలో మాల స్వాములు భక్తులు అంజన్న స్వామిని దర్శించుకుంటున్నారు. మాల స్వాములు కోనేరులో స్నానం చేసి అనంతరం మాల విరమణ చేసుకునేందుకు క్యూ పద్ధతి పాటించి విరమణ చేసుకుంటున్నారు. అంజన్న స్వామిని దర్శించు కునేందుకు చలో పందిళ్ళ కింద క్యూలైన్లలో గంటలకొద్ది నిలుచుని అంజన్న స్వామిని దర్శించు కుంటున్నారు. జై హనుమాన్ జై జై శ్రీరామ్ అంటూ కొండగట్టు అంతా శ్రీరామ నామ జై హనుమాన్ నామస్మరణతో మారుమోగుతుంది. 2లో

## నేడు కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్ర




- గత 12 ఏళ్లుగా హనుమంతి జయంతి రోజున ఏక్తా యాత్ర నిర్వహిస్తున్న బండి సంజయ్
- ఏక్తా యాత్రకు 50 వేల మంది వస్తారని అంచనా
- హిందూ ఏక్తా యాత్ర"లో పాల్గొననున్న సామాజిక సమరసత కన్వీనర్ అప్పాల ప్రసాద్

**సూర్య కరీంనగర్** 2లో



## ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామీణ అభివృద్ధిలో ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం జిల్లాలో సమర్ధవంతంగా వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలని, అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద కూలీల సంఖ్య పెంచెందుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో చిన్న నీటిపారుదల, లిఫ్ట్ ఇరిగేషన్, చెరువులు, ఎస్సారెస్పీ క్రింద ఉన్న వివిధ కాల్వల్లో మరమ్మత్తు (మిగతా 2లో)

## గుడి చెరువులో రెండు మృతదేహాలు లభ్యం

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజన్న గుడి చెరువులో రెండు గుర్తు తెలియని మృతదేహాలు బుధవారం మధ్యాహ్నం లభ్యమయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను గజ ఈతగాళ్ల సహాయంతో పోలీస్ వారు వెలికి తీసినారు, మృతులు ఒకరు అందజా 55-60, మరొకరు 35-40 వయస్సు వరకు ఉండొచ్చు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# నేడు కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్ర

**సూర్య కరీంనగర్**

హిందూ సంఘటిత శక్తిని చాటడమే లక్ష్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నేడు (గురువారం) కరీంనగర్ లో నిర్వహిస్తున్న "హిందూ ఏక్తా యాత్ర"పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా పెహల్గాం ఘటన నేపథ్యంలో దేశ ప్రజలంతా సంఘటితమై ఉగ్రవాద నిర్మూలనకు ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా హిందువుల్లో ఐక్యతా భావం నెలకొంది. ఈ నేపథ్యంలో రేపు నిర్వహించే 'హిందూ ఏక్తా యాత్ర'కు వేలాదిగా జనం తరలివచ్చే అవకాశాలు మెండుగా కన్పిస్తున్నాయి. 'హిందూ ఏక్తా యాత్ర' 22న సాయంత్రం 4 గంటలకు వైశ్యాభవన్ నుండి మొదలై రాత్రి పొద్దుపోయేదాకా కరీంనగర్ సిటీలోని ముఖ్య కూడళ్ల మీదుగా సాగుతూ తిరిగి వైశ్యా భవన్ వద్ద ముగియనుంది. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి పొద్దుపోయేదాకా ఆయా కూడళ్ల మీదుగా ప్రజలకు అభివాదం చేస్తూ హిందుత్వ వాదుల్లో జోష్ నింపనుంది. వివిధ సాంస్కృతిక, కళారూపాల ప్రదర్శనతోపాటు పెహల్గాం ఘటన నేపథ్యంలో భారత సైన్యం ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ 'ఏక్తా యాత్ర' కొనసాగనుండటం విశేషం. హిందువులను ఏకం చేసేందుకు ఆనాడు గణేష్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన బాల గంగాధర తిలక్ స్ఫూర్తితో బండి సంజయ్




కుమార్ కరీంనగర్ వేదికగా గత 15 ఏళ్లుగా ప్రతి ఏటా హనుమాన్ జయంతి నాడు 'హిందూ ఏక్తా యాత్ర' నిర్వహిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా గత ఏడాది హిందూ యాత్ర నిర్వహించలేదు. రెండేళ్ల అనంతరం నిర్వహిస్తున్న ఏక్తా యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చేలా ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే దాదాపు 50 వేల మంది ఈ యాత్రలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఇతర జిల్లాల నుండి సైతం బండి సంజయ్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, హిందుత్వ వాదులు ఈ యాత్రలో పాల్గొనే అవకాశాలున్నాయి. రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని పార్టీల్లోని హిందువులను ఏకం చేయడంతోపాటు హిందూ ధర్మ రక్షణ కోసం పాటుపడే వారంతా ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ఈసారి ఉమ్మడి కరీంనగర్ లోని వివిధ కుల సంఘాలు, వృత్తి సంఘాలు, కార్మిక, ధార్మిక సంఘాల నాయకులు సైతం ఏక్తా యాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల నిర్వహించిన 'హిందూ ఏక్తా యాత్ర' పోస్టర్ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులంతా పాల్గొన్న విషయం తెలిసిందే. ఈసారి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్, ప్రముఖ సంఘసేవకులు, వక్త అప్పాల ప్రసాద్ జీ ఏక్తా యాత్రలో పాల్గొని ప్రసంగిస్తారు.వాస్తవానికి బండి సంజయ్ ఏక్తా యాత్ర ప్రాముఖ్యాన్ని తగ్గించేందుకు అనేక మంది ఏక్తా యాత్రలు నిర్వహించారు. అయితే అంతగా సఫలం కాలేదు. బండి సంజయ్ హిందూ ఏక్తా యాత్ర కు భారీ ఎత్తున ప్రజలు తరలివస్తుండటం, కరీంనగర్ ప్రజలంతా ఈ యాత్రను తిలకించేందుకు ఎదురు చూడటం ఆనవాయి తీగా మారింది. ఈ నేపథ్యంలో హిందూ ఏక్తా యాత్ర ఛాంపియన్ గా బండి సంజయ్ అవతరించారు. ఈసారి కనీవినీ ఎరగని రీతిలో "హిందూ ఏక్తా యాత్ర" ను జయప్రదం చేయాలని బండి సంజయ్ నిర్ణయించారు. హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్రకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.



## "జనసంద్రం"లా మారిన "కొండగట్టు"..

(మొదటి పేజీ తరువాయి)

అలాగే మాల ధరించిన స్వాములు వాహనాలు పాదయాత్రలో తండోపతండాలుగా ఎటు చూసినా కాషాయ బట్టలతో మాల స్వాములు కొండగట్టుకు చేరుకుంటున్నారు.. స్వామిని దర్శించుకునేందుకు భక్తులు స్వాములకు మంచినీటి వసతితో పాటు భోజన సౌకర్యాలు పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా కల్పించారు.. రెండో రోజు బుధవారం ఎటు చూసినా కొండగట్టులో దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులు స్వాములతో జన సంద్రంలా మారిపోయింది... కొండగట్టు గుట్ట పైన జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నామస్మరణతో మార్మోగుతుంది.. చివరి రోజు రేపు కావడంతో బుధవారం రాత్రికి భక్తులు లక్షలాదిగా తరలివచ్చే అవకాశం ఉంది.. దీంతో పోలీసులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు.. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు మధ్య ఎప్పటికప్పుడు కొండగట్టు గుట్టపైన కింద పర్యవేక్షిస్తున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

పనులు గుర్తించి చేపట్టాలని, కాలువలలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో సిల్ట్, చెత్త , పిచ్చి మొక్కలు తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ క్రింద చేపట్టాలని కలెక్టర్ సూచించారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారులకు జూన్ రెండు నాటికి స్వయం ఉపాధి యూనిట్ మంజూరు పత్రం పంపిణీ చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా అర్హుల జాబితా ఎంపిక చేయాలని, జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదంతో తుది జాబితా తయారు చేయాలని అన్నారు. స్వయం ఉపాధి యూనిట్ గ్రౌండింగ్ కు పకడ్బందీ కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జడ్పీ సీఈఓ నరేందర్, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## భాగ్యరెడ్డి వర్మ జయంతి ఉత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**

సంఘసంస్కర్త విద్యాప్రదాత మాదరి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలు ఈ నెల 22 న ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి జయంతోత్సవ కమిటీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ని చైర్మన్ గా నియమించుకున్నారు.ఈ జయంతోత్సవ కార్యక్రమానికి జిల్లా మంత్రులను శాసనసభ్యులను జిల్లా కలెక్టర్ మరియు అడిషనల్ కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ ను స్వచ్ఛంద సంఘ సభ్యులను దళిత సంఘాల నాయకులను తదితరులను ఆహ్వానించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ గౌడ సంక్షేమ సంఘ నాయకులు

**సూర్య కరీంనగర్**

బొమ్మకల్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర సందర్భంగా శ్రీ రేణుక మాతను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘ నాయకులు దర్శనం చేసుకొని సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్, కరీంనగర్ మండలం అధ్యక్షులు బుస శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్ మండ లం అధ్యక్షులు రావుల శ్రీనివాస్ గౌడ్, మానకొండూర్ నియోజకవర్గం ఇంచార్జి గోపాగోని నవీన్ గౌడ్, బొమ్మకల్ గ్రామ గౌడ సంఘ నాయకులు, కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త నియమకాలకు శ్రీకారం చుట్టిన ఎస్.ఎస్.జె.డబ్ల్యు.హెచ్.ఆర్సి

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమం సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ నోముల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం అయింది. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డాక్టర్ గంప హనుమ గౌడ్ రావడం జరిగింది. సామాజిక న్యాయం కొరకు సంస్థలో ప్రతి ఒక్కరికి ఆహ్వానం పలుకుతున్నామని వారు తెలిపారు. అంతేకాకుండా పాఠశాలలో జూనియర్ కాలేజీలలో మరియు డిగ్రీ కాలేజీలలో పిల్లలకు మద్యపానము, ధూమపానము , డ్రగ్స్, నాదకద్రవ్యాల పైన అవగాహన కల్పించడానికి కూడా మేము ముందున్నామని చెప్పడం జరిగినది. అయితే ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ కొప్పుల విజయకుమార్ జాతీయ చైర్మన్ పాల్గొంటారు, వారి నేతృత్వంలో ఐడి కార్డు, నియామక పత్రాలు అందజేయడం జరుగుతుంది. ఇట్టి సమావేశాన్ని జూన్ నెల 7,8 తేదీలలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా చైర్మన్ గాజుల వేణు కుమార్ తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ భూమిని సర్వే చేసిన అధికారులు

**సూర్య, హుజూరాబాద్:**

హుజూరాబాద్ పట్టణ శివారులోని పరకాల క్రాస్ రోడ్ వద్ద గల 1869 సర్వే నెంబర్ గల ప్రాంతంలో కొంత భూమి ఆక్రమణకు గురైందని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బుధవారం అధికారులు సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే ఏడి ప్రభాకర్, ఆర్డీఓ రమేష్ బాబు, తహశీల్దార్ కే. కనకయ్య, ఆర్ఐ శేఖర్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సర్వే వివరాలను ఉన్నతాధికారులకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు.

## రామగుండం ఎన్టీపీసీలో ప్రమాదం

### - ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులకు తీవ్ర గాయాలు

**సూర్య-గోదావరిఖని:**

ఇక్కడి రామగుండం పవర్ ప్లాంట్ లో బుధవారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. బుధవారం ఉదయం షిఫ్టులో విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపురం చెందిన కొమురయ్య, అన్నపూర్ణ కాలనీకి చెందిన అంకూస్ స్టేజ్-2 నాలుగో యూనిట్ టర్బైన్ వద్ద విధులు చేస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఆయిల్ పైప్ లైన్ లీకేజీ కావడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలో వేడి ఆయిల్ ఆ ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులపై పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి కార్మికులు చికిత్స నిమిత్తం పర్మినెంట్ టౌన్షిప్ లోని ధన్వంతరి ఆసుపత్రికి తరలించారు. కొమురయ్యకు గాయాలు ఎక్కువ కావడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.







నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# గాలివాన బీభత్సం...

## - కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం - ఈదురు గాలులకు లేచిపోయిన రేకులు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలో బుధవారం సాయంత్రం ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఎండలకు ఉక్కిరిబిక్కినయిన ప్రజలు ఒక్కసారి వర్షం కురిసి చల్ల బడడంతో ఆరు బయట సేద తీరారు. మండల కేంద్రంతో పాటు కొత్తపల్లి కొనుగోలు కేంద్రంలో దాన్యం తడిసి ముద్ద అయింది.

**- కాంట వేసిన తరలించని ధాన్యం..**






మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రంలో ఐదు రోజుల క్రితం కాంటపెట్టి దాన్యం బస్తాలు అక్కడే ఉంచడంతో చిలుక స్వామి అనే రైతు వర్షానికి టార్పాలిన్ కవర్లు కప్పుతూ పడిగాపులు కాస్తున్న అధికారులు ఎవరు దాన్యం బస్తాలు తరలించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. దాన్యం బస్తాల కింది నుండి వరద నీరు వెళ్లడంతో మొలకలు వస్తున్నాయని తూకం వేసిన కూడా ధాన్యం తరలించకపోవడం ఏంటని రైతు వాపోయాడు.

**- గాలివానకు లేచిపోయిన రేకులు..**

మండల కేంద్రంలోని సీతారాం బజార్ కాలనీలో ఓ దుకాణం రేకులు గాలివానకు లేచి విద్యుత్ స్తంభాల మీద పడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.




# భారత దేశానికి రాజీవ్ గాంధీ సేవలు ఆదర్శనీయం

## - పట్టణ, అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని తిప్పాపురంలో రాజీవ్ గాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ, అర్బన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పిల్లి కనకయ్య మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఆధునికత ప్రగతిశీల సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి గొప్ప మార్గాన్ని చూపారని కొనియాడారు. సైన్స్‌ని ప్రోత్సహించారు. టెలికాం రంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చారని, శాంతి, ప్రజాస్వామ్య విలువలకు



తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తుచేశారు. ఈ దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, యువతకు అవకాశాలు కల్పించి దేశ ప్రగతికి పాటుపడాలని సంకల్పించారు. ఓటు హక్కు 21 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి యువతకు గొప్ప అవకాశాన్ని కల్పించారని అన్నారు. రాజీవ్ గాంధీ గారు పంజాబ్ ఒప్పందం, ఇండియా, శ్రీలంక ఒప్పందం వంటి శాంతి నిర్ణయాలతో ప్రపంచ మన్ననలు పొందారు అన్నారు. ఈ కార్యక్రమలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరంపు రాకేష్, నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, కత్తి కనకయ్య, వస్త్రాది కృష్ణ, ఎర్రం ఆగయ్య, చిలివేరి శ్రీనివాస్, తోట రాజు, సాబీర్, నాగుల మహేష్, అక్కనపెల్లి నరేష్, అనపట్ల ప్రభాకర్, నాగుల రాము, దాడి మల్లేశం, అరుణ్ తేజ చారి, అంబటి చందు, కొత్త అనిల్, ఎర్ర శ్రీనివాస్, బొమ్మ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి ఉపాద్యాయుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**- ఎంఇఓ శ్రావణ్ కుమార్**

**సూర్య బోయినపల్లి**



ప్రాథమిక స్థాయి ఉపాద్యాయుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 21.5.2025 నుండి 25.5.2025 వరకు (05) రోజులు తెలుగు, ఇంగ్లీష్,మ్యాథ్స్, ఏవీఎస్ లపై శిక్షణ తరగతులు నడుస్తాయని ఎంఇఓ ఎన్. శ్రావణ్ కుమార్ తెలిపారు. ఇట్టి శిక్షణ తరగతులు సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థులలో వారి తల్లిదండ్రుల్లో బడి పట్ల విశ్వాసం పెంచి విద్యార్తుల సంఖ్య పెంచాలని విద్యార్థులను ఆకట్టుకునేలా వారిలో ఆశక్తి పెంచేలా బోధన సాగాలని, అత్యాధునిక సాంకేతికను జోడించి బోధించాలని, నాణ్యమైన విద్యాబోధన నైపుణ్యం ఉన్న టీచర్స్ ప్రభుత్వ బడులలో ఉన్నారని తెలిపారు. ఇట్టి శిక్షణకు మండల రిసోర్స్ పర్సన్స్‌లు ఎన్. కనుకయ్య, బి.చంద్ర శేఖర్, వి.జగన్ మోహన్,పి.రవికుమార్,హెచ్. సురేంద్రస్వామి,బి. కుమారస్వామి,బి.శ్రీనివాస్, బి.నరేంధర్ టెక్నికల్ పర్సన్ ఎస్.చంద్రమౌళి పాల్గొనడం జరిగింది. ఇట్టి శిక్షణకు మండలంలోని అన్ని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాద్యాయులు అందరూ పాల్గొ నడం జరిగింది. ఇట్టి శిక్షణ తరగతులను జిల్లా రిసోర్స్ పర్సన్స్‌లు కే.శ్రీనివాస్, ఆర్.స్వరాజ్య లక్ష్మిలు సందర్శించి మాటాడడం జరిగింది.



## హిందూ ఏక్త యాత్ర ను విజయవంతం చేయాలి

**సూర్య చందుర్తి**



హింధూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పత్రికముకంగా మాట్లాడుతూ నేడు హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలని కోరారు. హిందువులు ఐక్యంగా ఉండాలని కోరుతూ నేడు జరగబోయే హిందూ ఏక్తా యాత్రకు హిందూ అభిమానులు, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## వివాహ వేడుకలకు హాజరైన చల్మెడ, ఏనుగు మనోహర్ రెడ్డిలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలోని పురగిరి క్షత్రియ పెటిక కళ్యాణమండపంలో బుధవారం జరిగిన పోతారాజు శ్రీకాంత్-మనీషాల వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు, రాష్ట్ర నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సీనియర్ నాయకులు చిలుక పెంటయ్య, బైరగోని రమేష్, బత్తుల కమలాకర్, అజయ్, ఏరెడ్డి రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

**సూర్య కోనరావుపేట**




కోనరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ తరగతులను ఎం.ఈ.వో మురళీ నాయక్ మంగళవారం ప్రారంభించారు.మండలానికి చెందిన 74 మంది ఉపాధ్యాయులు శిక్షణ తరగతులకు హాజరైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు పునరంకితం కావాలని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య వల్లే వాళ్ళ జీవితాలను మార్చుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల ల్లో మంచి నాణ్యమైన విద్య అందుతుందనే భరోసాను తల్లితండ్రులకు కల్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మనమందరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న చందుర్తి ఎస్సై అంజయ్య

**సూర్య చందుర్తి**



రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా బుధవారం రోజున చందుర్తి ఎస్సై అంజయ్య ఉత్తమ పురస్కారమందుకున్నారు. ఎస్సై అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ గితే, వేములవాడ ఎఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకటేశ్వర్ల సూచనల ప్రకారం చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కేసులను త్వరితగాతినా నేర పరిశోధన చేసి, పెండింగ్‌లో గల కేసులను తగ్గించినందుకుగాను రాష్ట్ర పోలీస్ శాఖలో మొదటి స్థానం పొంది ఉత్తమ అధికారిక పురస్కారంతో పాటు క్యాష్ రివార్డ్‌ని రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా తీసుకున్నట్లుగా తెలిపారు.ఇట్టి పూరస్కారం పొందినందుకుగాను చందుర్తి ఎస్సై బి.అంజయ్యను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య రుద్రంగి**



మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో పేదరిక నిర్మూలన కోసం రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధి దిశగా సాగుతుందంటే అది ఆయన కృషివల్లేనన్నారు దేశంలో పేదరిక నిర్మూలన జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరు రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు తర్రె లింగం, పల్లి గంగాధర్, అక్కనపల్లి శ్రీనివాస్, దయ్యాల శ్రీనివాస్, దాసరి గంగరాజం, పల్లికొండ వినయ్ అక్కెనపల్లి శ్రీనివాస్‌తో పాటు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**సూర్య బోయినపల్లి**



మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించి అనంతరం పండ్ల పంపిణి చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.

# అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**సూర్య,రాయికల్**

కొత్త పాత అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం రామాజీ పేట్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రూ.15 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ భూమి పూజ చేసారు.అలాగే రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న పల్లె దవాఖానా నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,నియోజకవర్గంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11 కోట్ల వరకు మంజూరు కాగా,ప్రతి గ్రామంలో 10 లక్షలకు తగ్గకుండా నిధులు కేటాయించడం జరిగిందన్నారు.10 కోట్ల ఈజియస్ నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేయటం జరిగిందన్నారు.రామాజీపేట సాగు అవసరాల నిమిత్తం భూపతిపూర్ చెరువుకు తూము ఏర్పాటు చేసి గేట్లు బిగించడం జరిగిందనీ,రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, రామాజీపేటకు వీరాపూర్ రోడ్డు,కుమ్మరిపల్లి రోడ్డు పూర్తి చేయడానికి తనవంతుగా కృషి చేస్తానని, జగిత్యాల నియోజకవర్గానికి రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయనీ,ఇటిక్యాల ప్రజల వైద్య అవసరాల నిమిత్తం పల్లె దవాఖానా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందనీ, అందరినీ కలుపుకొని నియోజకవర్గ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తా అన్నారు.బీద మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడానికి ప్రజల చెంతకే వైద్యం అనే విధంగా పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్,ఎంపీడీవో చిరంజీవి, ఇంచార్జీ ఎమ్మార్వో గణేష్, ఏ.ఇ.రాజమల్లయ్య, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,మాజీ సర్పంచ్ బెజ్జంకి రమాదేవి మోహన్,వాసరి రవి,నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,గన్నె రాజిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, గంగారెడ్డి, సమల్ల వేణు, మోహన్రెడ్డి, మల్లారెడ్డి, సూర విజయ్,శంకర్,గంగాధర్,సత్తయ్య, శేఖర్, రాజగోపాల్, గంగరాజం, నర్సయ్య, డా.సతీష్, రవీందర్, నాయకులు, అధికరులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మేడిపల్లి మండల కేంద్రంలో

# నూతనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు



**సూర్య మేడిపల్లి**

ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఉమ్మడి మేడిపల్లి భీమారం మండలాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా మేడిపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలను 2025-2026 విద్యా సంవత్సరం సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం మేడిపల్లి మండల కేంద్రంలో గ్రంధాలయ భవనాన్ని జూనియర్ కళాశాల భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి మేడిపల్లి మండల చిరకాల కోరిక మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అని అన్నారు. నేడు కళాశాల ప్రారంభోత్సవ సమావేశం ఏర్పాటు చేసుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను ప్రైవేట్ కళాశాలలకు దీటుగా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో కోనరావుపేట చందుర్తి రుద్రంగి మండలాలలో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. గత పాలకులు మేడిపల్లి మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని ప్రజలు ఎదురుచూసిన నిరాశే మిగిలిందని మన ప్రజా ప్రభుత్వం కళాశాలను ఏర్పాటు చేసుకోవడం ప్రజలకు సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల తరగతులు మొదలుకానున్నాయని అధిక సంఖ్యలో విద్యార్థులు కాలేజీలో చేరి కళాశాలలో విద్యనభ్యసించాలని అన్నారు. నాయకులు అనేవారు సంక్షేమ పథకాలను పంపిణీ చేయడమే కాదు ప్రజల కోరుకునేది తేవాలని అన్నారు. 150 కోట్లతో వేములవాడ రాజన్న దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్, మోత్కరావుపేట్ చందుర్తి రోడ్డు అనుమతులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్, డి ఐ ఈ ఓ బినారాయణ, ప్రిన్సిపాల్ వై రమేష్ బాబు, మేడిపల్లి భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాలకు ప్రయోజనం కలిగేలా విద్యను విస్తరించిన రాజీవ్ గాంధీ

**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి అజీమ్**

**సూర్య-కథలాపూర్**



భారతరత్న, రాజనీతిజ్ఞుడు, ఆధునిక కంప్యూటర్విప్లవ పితమహుడు, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బడుగు బలహీన వర్గాలకు ప్రయోజనం కలిగేలా జాతీయ విద్యావిదానాన్ని విస్తారించారని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్ అన్నారు. మండల కేంద్రంలో బుదవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజుతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. యువతరంలో శక్తివంతమైన మార్పును ఆకాంక్షించి కంప్యూటర్ యుగానికి నాంది పలికారని పేర్కొన్నారు.

## ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది రాజీవ్ గాంధీ

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**


**సూర్య-కోరుట్ల**



భారతదేశం ఐటీ రంగంలో విప్లవాత్మక విజయం సాధించడానికి పునాది వేసింది స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్‌లో బుధవారం స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ,నాయకులు ఎంబేరి నాగభూషణం, ఏలేటి మహిపాల్ రెడ్డి,పసుల కృష్ణప్రసాద్,ఏఆర్ అక్బర్,ఆడెపు మధు, కట్కమ్ చంద్రశేఖర్, గంగాధర్,చిట్యాల లక్ష్మీనారాయణ,శ్రీరాముల అమరేందర్, మర్రిపెల్లి జనార్దన్, రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో ముందుండాలి

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కాచారం గ్రామంలో బుధవారం రోజు నిర్వహించిన క్రికెట్ పోటీల ముగింపు వేడుకలలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడలు యువతకు శారీరక మానసిక వికాసానికి తోడ్పడుతాయని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలలోని యువతకు స్ఫూర్తిని నింపేందుకు ఎంతగానో తోడ్పడతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అతని వెంట మేడిపల్లి,భీమారం రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డిలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువకులు,వివిధ సంఘాల నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యతతో కూడిన డ్రెస్సులు అందేలా చర్యలు

**- డిఆర్డిఏ పిడి రఘువరన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రభుత్వ పాఠశా లల్లో చదివే విద్యా ర్థిని విద్యార్థులకు ప్రభుత్వం అందించే దుస్తులు మహి ళా సంఘాల సభ్యులచే నాణ్యత తో కుట్టించి అందేలా చూస్తామని జిల్లా డిఆర్డిఏ పిడి రఘువరణ్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో దుస్తులు కుట్టే కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అక్కడ దుస్తుల తయారీ విధానం, నాణ్యత, స్కూల్ వారీగా, విద్యార్థి వారీగా కుట్టే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు జిల్లాలో పాత 18మండలాల్లో ఆయా క్లస్టర్స్ వారీగా కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడే ఆ మండలంకి సంబందించి డ్రెస్సులు కుట్టుంచి ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర సెర్ప్ సి.ఇ.ఓ ఎప్పటికప్పుడు జిల్లాల వారీగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంద న్నారు. జిల్లాలో ఎపియంలు, సి.సి.ల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేస్తు నిర్దేశించిన గడువు లోగా అందేలా చూడటం జరుగుతుందని అన్నారు.డిపియం మల్లేశం, ఎపియం వి.గంగాధర్, సిసి.బి.రవీందర్, వి.ఓఏ.రమ, కేంద్రం నిర్వాహకులు విజయ, పలువురు దుస్తులు కుట్టే మహిళలు ఉన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య ఎండపల్లి**




కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. వెల్లటూరు మండల కేంద్రంలోని అంబే ద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా. పలువురు పేదలకు పండ్ల పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ సేవల్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటీ సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుదరి రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, సప్ప లింగయ్య, గుమ్ముల వెంకటేష్, బోడకుంటి రాజయ్య, కూస లక్ష్మణ్, గోపతి నరేష్, దావుల శశి, సింగతి శ్రీను, మన్నె సురేష్, బిదారి భూమయ్య, పర్వతి సాయి, ముచర్ల కొమురయ్య, తాటికొండ వెంకట్రావ్, కుశనపెల్లి దుర్గయ్య, నేరెళ్ళ బుచ్చయ్య, రామిళ్ళ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య- సుల్తానాబాద్**

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ పట్టణంలోని నెహ్రూ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ రమణా రావు స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడు తూ గ్రామాల అభివృద్ధి కోసం నేరుగా కేంద్ర



నిధులతో గ్రామ పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఘనత, దేశంలో టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుంద న్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిగా చేసి రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుక సతీష్, బిరుదు కృష్ణ, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో పోలీసు సేవలు భేష్

## - క్యూఆర్ కోడ్ ద్వారా పోలీసు సేవలపై అభిప్రాయాలు తెలపండి
## - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**సూర్య-గోదావరిఖని**

తెలంగాణ రాష్ట్రంలో సామాన్య ప్రజలకు అందుతున్న పోలీసు సేవలపై క్యూఆర్ కోడ్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా యూనిట్ ల వారిగా టాప్ 10 ఎంపికలో రామగుండం పోలీస్ కమిషనరేట్ కు మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే విధంగా పోలీస్ స్టేషన్‌ల వారిగా టాప్ 10 ఎంపికలో అంతర్గాం పోలీస్ స్టేషన్ కూడా మూడవ స్థానంలో నిలిచింది. ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీసులు, పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు, పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. ఇట్టి క్యూఆర్ కోడ్, సి.ఎఫ్.సి ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డీజీపీ ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్ లను ఎంపిక చేయడం



జరిగింది. ఇందులో యూనిట్‌ల వారిగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మూడవ స్థానం, అంతర్గాం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం జరిగింది. ఇట్టి అవార్డులను బుధవారం రాష్ట్ర డీజీపీ జితేందర్ చేతుల మీదుగా కమిషనరేట్ తరుపున మంచిర్యాల డీసీపీ భాస్కర్, అంతర్గాం ఎస్ఐ వెంకటేష్ అందుకున్నారు. రామగుండం కమిషనరేట్ పోలీసులు అంకితభావంతో, అమూల్యమైన పోలీసు సేవలు అందించడం, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులను, సిబ్బందిని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్యూఆర్ కోడ్ రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో, ఉన్నతాధికారుల కార్యాలయాల వద్ద, సోషల్ మీడియా, పోలీస్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటుందని, క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే అందులో పోలీసుల పనితీరు గురించి ప్రశ్నలు ఉంటాయని వాటికి సమాధానాలు టైప్ చేసి పంపాలని లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం పంపవచ్చు అని తెలిపారు. ఎఫ్ఐఆర్ గురించి, ఈ చలాన్ (ట్రాఫిక్ ఉల్లంఘనలు), పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని సీపీ చెప్పారు. ప్రస్తుత పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలు విశ్లేషించి వాటి ఆధారంగా పోలీస్ సేవల ప్రమాణాలు మెరుగుపర్చకొని తద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని, ప్రజలు తమ అభిప్రాయాలను, సలహాలు, సూచనలు తెలుపాలని సీపీ సూచించారు.

# మరణించిన ఉపాధ్యాయుని కుటుంబానికి చేయూత

## - వెల్ఫేర్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి యుఆర్ఎస్ పాఠశాలలో తెలుగు సిఆర్టిగా పనిచేసిన జంగిడి రాజేందర్ మరణించగా ఆరు లక్షల చెక్కును వారి తల్లిదండ్రులకు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చావ రవి మాట్లాడుతూ ఇప్పటివరకు 38మంది మరణించిన వారి కుటుంబ సభ్యులకు రెండు కోట్ల 28 లక్షల రూపాయలు అందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించాల్సిన డిఏ బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సిని కూడా



అమల్లోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ యుఆర్ఎస్ ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కే. కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపెల్లి లక్ష్మణ్, పాఠశాల ఎస్ఓ బి సతీష్, అదేవిధంగా జిల్లా బాధ్యులు భాస్కర్, మండల బాధ్యులు, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**-ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు**

ఇప్పటివరకు 30 లక్షల రూపాయలు హాస్పిటల్ ఖర్చు చేయడం జరిగిందని, ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయిన మాకు టీఎస్ యుటిఎఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా మాకు 6 లక్షల సహాయం అందించి ఆదుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

# మానస- రాజేష్‌ల కళ్యాణ మహోత్సవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తబిత బాలల సంరక్షణ సంస్థ పుత్రిక చి.ల.సౌ. యన్.మానస, రేణుక యాకయ్యల ఏకైక పుత్రుడు యమ్.రాజేష్ కళ్యాణం బుధవారం రోజున ఉదయం 11 గంటల 5 నిమిషాల సుముహూర్తంలో కలెక్టరేట్ ప్రాంగణంలోని వెంకటేశ్వర ఆలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్ డి.వేణు, టి.ఎన్.జి.ఓ అధ్యక్షులు బొంకురి శంకర్, జిల్లా ఉన్నతాధికారులు అధికారులు బంధుమిత్రులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరుల కోసం జిల్లాలోని టీఎన్జీవో సంఘం సేకరించిన 61 వేల 800 రూపాయల చెక్కును కలెక్టర్ అందించారు.

# మీసేవ లాగిన్ వాడుతున్న ఆన్ లైన్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

## - పెద్దపల్లి తహశీల్దార్‌కు మీసేవ సెంటర్ నిర్వాకుల వినతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలో నిర్వహణలో లేని మీసేవ సెంటర్ల లాగిన్ ను వాడుతున్న ఆన్ లైన్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి తహసిల్దార్‌కు మీసేవ కేంద్రాల నిర్వాహకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. తహసిల్దార్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పెద్దపల్లి మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రతి అంశాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకువస్తున్నామని, నిర్వహణలో లేని మీసేవ కేంద్రాల లాగిన్ ను ఆన్లైన్ సెంటర్‌లు వినియోగించుకొని తప్పుతో పట్టిస్తున్నారని వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆన్లైన్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. తాసిల్దార్ కు వినతి అందించిన వారిలో మీసేవ నిర్వాహకులు మిట్టపల్లి శ్రీనివాస్, బంక భూమయ్య, నాగుల మల్లేశం, మహేందర్, బాబు, రామకృష్ణ, సురేష్, రాజేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నూతన తహసీల్దార్‌గా దత్తు ప్రసాద్ రావు

**సూర్య-గోదావరిఖని**




రామగుండం నూతన తహసీల్దార్‌గా బీరుకూరి దత్తు ప్రసాద్ రావును నియమిస్తూ బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలువురు తహసీల్దార్‌లు బదిలీ కాగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న దత్తు ప్రసాద్ రావు రామగుండంకు బదిలీ అయ్యారు. గతంలో కాటారం, మల్హర్, మందమర్రి, కన్నెపల్లి మండలాల్లో పనిచేసిన ఆయన గత అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో పని చేస్తున్న సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బదిలీ అయ్యారు. ప్రస్తుతము ఆసిఫాబాద్ జిల్లా కెరిమెరిలో పని చేస్తూ తిరిగి సొంత జిల్లాకు బదిలీపై వచ్చారు.

# తెలంగాణ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం స్థానిక తెలం గాణ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నవ భారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 34 వర్ధంతి



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మల్లారెడ్డి తిరుపతి రెడ్డి అనుము రాములు దేవనపల్లి చక్రపాణి టి సాగర్ మెతుకు అవినాష్ మెరుగు రాజేశం దిడ్డి లక్ష్మణ్ తూట్లు శ్రీనివాస్ రమాటేకు నరేష్ గొడ్డిసల్లా రాకేష్ బామాండ్ల నవీన్ మండల తిరుపతి రాజేశాం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కళాశాలల ఫీజు పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- ఏబీవీపీ డిమాండ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇంజనీరింగ్ కళాశాలల ఫీజుల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. . అనంతరం జిల్లా వ్యాప్తంగా మహిళల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఫోక్సో కేసులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ బి ఎస్ లతకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేశ్, కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మూడేళ్లకు ఒకసారి పెరిగే ఇంజనీరింగ్ కళాశాలల ఫీజులను ఇష్టారీతిన పెంచడానికి ప్రతిపాదనలు పంపిన టిఏఎఫ్ఆర్సి నిర్ణయాన్ని ఎబివిపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కళాశాలలు తప్పుడు అడిట్ లెక్కలు చూపిస్తూ ఫీజులు



పెంచుకొని పేద విద్యార్థుల దగ్గర లక్షలకు లక్షలు డబ్బులు వసూలు చేయడానికి సిద్ధం అవుతున్నాయని ఆరోపించారు. . డిమాండ్ లో ఉన్న కోర్సులకు లక్షల రూపాయలు డొనేషన్ల పేరుతో వసూలు చేస్తూ ఉన్నాయి అయినప్పటికీ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల యజమాన్యాల దాహం తీరకుండా ప్రభుత్వానికి ఫీజులు పెంపు చేయమని తప్పుడు లెక్కలు సమర్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇంజనీరింగ్ బి కేటగిరి అడ్మిషన్లను కూడా మెడికల్ కాలేజీల విధానంవలె ఆన్లైన్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. టీచింగ్ ,నాన్ టీచింగ్ ,లైబ్రరీ ,ల్యాబ్స్ ఇలా ఎటువంటి వసతులు లేకున్నా తప్పుడు ఆడిట్ రిపోర్ట్స్ తో దోచుకోవడానికి సిద్ధం అవుతున్నాయి ప్రైవేట్ కళాశాలలు . కొన్ని కళాశాలలు ఏకంగా 2 లక్షలు పెంచుకునేందుకు ప్రతిపాదనలను పెట్టింది .ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల తీరు చూస్తుంటే పేద ,మధ్య తరగతి విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందని ద్రాక్ష లాగా మారేలా ఉంది అన్నారు. తప్పుడు ఆడిట్ లెక్కలు చూపించిన కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి. కళాశాలలు సమర్పించిన ఆడిట్ రిపోర్టుపై సమగ్ర విచారణ జరిపి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి అన్నారు. అలాగే నాణ్యత ప్రమాణాలు పాటించని కళాశాలల పైన చర్యలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, నాయకులు సిద్దార్థ, శ్రీకాంత్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు

**సూర్య ఎండపల్లి**

రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా 2024 -25 సంవత్సరమునకు సంబంధించి స్వయం ఉపాధి పథకాలకు వ్యక్తిగత రుణాల కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న, మండల పరిధిలోని లబ్ధిదారులకు , 23 మే 2025 నుండి 29 మే 2025 వరకు కార్పొరేషన్ వారిగా జెడ్ పి హెచ్ ఎస్ ఎండపల్లి మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేయబడుతుందని ఇన్చార్జ్ మండల అభివృద్ధి అధికారి యు. నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, మండలంలోని దరఖాస్తు చేసుకున్న అన్ని గ్రామాల లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, ముందుగా ఎస్సీ, ఈ బి సి ,మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్ల పరిధి లబ్ధిదారులకు మే 23న, ఎస్సీ కార్పొరేషన్ల పరిధి లబ్ధిదారులకు రెండు రోజులు 26 న రాజారాంపల్లి, సూరారం, ఉండేడ, ముంజంపల్లి, మారేడుపల్లి, శానబండ, పడకల్ ,గుల్లకోట, కొండాపూర్, వారికి అలాగే 27న కొత్తపేట అంబారిపేట చెర్లపల్లి గోడిసెలపేట ఎండపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అలాగే బీసీ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు రెండు రోజులు 28 న రాజారాంపల్లి సూరారం ఉండేడ,ముంజంపల్లి మారేడుపల్లి,శానబండ,



పడకల్,పాతగూడూర్ గుల్లకోట, కొండాపూర్ వారికి, అలాగే 29 న కొత్తపేట అంబారిపేట,చర్లపల్లి గోడిసెల పేట,ఎండపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని,కావున లబ్ధిదారులు, తగిన ధ్రువీకరణ పత్రాలైన,ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు,రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము, బ్యాంకు ఖాతా, రెండు ఫోటోలు, పాన్ కార్డ్, విద్యార్హతలు తదితర ధ్రువీకరణ పత్రాలు తీసుకొని ఇంటర్వ్యూకు హాజరుకావాలని ఇన్చార్జ్ మండల అభివృద్ధి అధికారి నరేష్ కుమార్ తెలిపారు,

# ముగింపు దశకు వరి దాన్యం కొనుగోళ్లు

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి కొనుగో ళ్లు ప్రక్రియ ముగింపు దశకు వచ్చాయని జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలో కొనుగోలు ప్రక్రియ, రవాణా, టాబ్ డేటా తదితర అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ 137 కొనుగోలు కేంద్రాలకు గాను 65 కేంద్రాలను ముగించడం జరిగిందని,మిగతా కేంద్రాలను త్వరితగతిన ముగించడం జరుగుతుం దన్నారు. ఇప్పటివరకు 11,51,922.00 క్వింటాళ్ల ధాన్యం సేకరించడం జరిగిందని, వాతావరణం పరిస్థితుల దృష్ట్యా నిర్వాహ కులు, రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంతకుముందు గుల్లపేట ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ డిపియం మల్లేశం, ఫైనాన్స్ డిపియం విజయ భారతి సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలిం చారు. వారి వెంట ఎపియం వి. గంగాధర్, సిసి. రవీందర్, శ్రీనివాస్, వి. ఓ. ఏ. లు రమ, జ్యోతి, కమిటీ సభ్యులు, రైతులు తదితరులు ఉన్నారు.

# రాజశేఖర్ విశిష్ట సేవలకు గుర్తింపు పదోన్నతి

**- జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్పెషల్ గ్రేడ్ మార్కెట్ కార్యదర్శి గా పదోన్నతి పై కామారెడ్డి బదిలీపై వెళు తున్న తన్నీరు రాజశేఖర్ రైతులకు విశిష్ట సేవలు అందించారని జిల్లా మార్కెటింగ్ అధికారి డి.ప్రకాష్ అన్నారు. బుధవారం జగిత్యాల వ్యవసాయ మార్కెట్ ఆవరణలో స్పెషల్ గ్రేడ్ మార్కెట్ సెక్రటరీ గా పదోన్నతి పై వెళు తున్న తన్నీరు రాజశేఖర్ కు ఆత్మీయ పదోన్నతి బదిలీ వీడ్కోలు సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ అధికారుల, ఉద్యోగుల విశిష్ట సేవలకు గుర్తింపు ఉంటుంద న్నారు. సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ మార్కెట్ లో రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇప్పించి వారి అభిమానానికి రాజ శేఖర్ పాత్రుడయ్యాడని,అలాగే టీఎన్జీఓల జగిత్యాల యూనిట్ అధ్యక్షుడుగా పనిచేస్తు ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం రాజ శేఖర్ కృషి చేశారని కొనియాడారు. జిల్లా మార్కెట్ పెన్షనర్ల అధ్యక్షుడు గౌరిశెట్టి విశ్వనాథం మాట్లాడుతూ రాజ శేఖర్ వృత్తిపట్ల నిబద్ధత కలిగిన అధికారి అని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అసిస్టెంట్ సెక్రెటరీ పి.రమణ,రైస్ మిల్లర్ల నేతలు గోలి రమేష్,కొండ లక్ష్మణ్,బట్టు ప్రవీణ్,వివిధ మార్కెట్ల సెక్రటరీలు ప్రశాంత్, వరలక్ష్మి, సురేందర్,ఇంద్రసేన్ రెడ్డి,సాయిలు, చంద్రశేఖర్,మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆన్లైన్ స్కిల్ డెవలప్మెంట్ సైకాలజీ కోర్సులు

**- డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




కరీంనగర్ చైతనా సైకాలజికల్ లెర్నింగ్ సెంటర్ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఉచిత సైకాలజీ ఆన్లైన్ స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులు బీపీఎల్ కుటుంబాలకు చెందిన విద్యార్థు లు, యువకులకు వృత్తిపరమైన నైపుణ్యాలు సాధించ డానికి సహాయపడుతుంది. సర్టిఫికేట్ కోర్స్ ఆఫ్ ప్రాక్టీస్ ఇన్ కౌన్సెలింగ్ సైకాలజీ, చైల్డ్ సైకాలజీ మరియు కెరియర్ కౌన్సెలింగ్ కోర్సులు ప్రవేశం పొందడానికి గ్రాడ్యుయేషన్ లేదా పీజీ సైకాలజీ ఉన్నవారు ఈ నెల 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు 97039 35321 నంబర్కు కాల్ చేసి లేదా వాట్సాప్ ద్వారా లేదా mail id atlasrini-vasreddy.dietexpert@gmail.com లలో సంప్రదించవచ్చునని, ఇట్టి అవకాశంను యువత సద్వినియోగం చేసుకోవాలని డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## వేములవాడ డిపో మేనేజర్ కి వినతి పత్రం

**అందజేసిన కొడిమ్యాల మండల రైతు ఐక్య వేదిక అధ్యక్షులు**

**సూర్య కొడిమ్యాల**



వేములవాడ నుండి జగిత్యాల వరకు నడిపే బస్సులు వయా కొడిమ్యాల అంగడి బజార్ వరకు నడపాలని బుధవారం కొడిమ్యాల మండల రైతు ఐక్య వేదిక అధ్యక్షు లు ఏలేటి నరసింహారెడ్డి వేముల వాడ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్ణయం తీసుకోగలరని కోరడం జరిగింది అని అలాగే వేములవాడ నుండి నేరుగా నల్లగొండ, చెప్యాల వయా రామకిష్టాపురం నుండి కొడిమ్యాల మాడల్ స్కూల్ వరకు బస్సు నడిపితే విద్యార్థులకు ఉద్యోగులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని విరందరని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన బస్సు సౌకర్యం కల్పించాలని కొడిమ్యాల మండల ప్రజల సౌకర్యార్థం కోరడమైనది అని తెలిపారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

**సూర్య మేడిపల్లి**



మేడిపల్లి మండల కేంద్రంలో బుధ వారం రోజు రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ రాజీవ్ గాంధీ చిత్రపటాని కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి భీమారం రెండు మండలాల ప్రెసిడెంట్లు ఏనుగు రమేష్ రెడ్డి సింగిరెడ్డి రమేష్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ వైర్లు తెగిపడి రెండు గేదెలు పెంపుడు కుక్క మృతి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రలోని సిరిపూర్ లో మంగళ వారం రాత్రి వీచిన ఈదురు గాలు లకు విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. ఈ ప్రమాద ంలో పర్స నర్సయ్యకు, సామల శ్రీనివాస్ కు చెందిన రెండు గేదేలు, మీర విగ్నేష్ కు చెందిన పెంపుడు కుక్క మృతి చెందాయి. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు

# రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు

**- ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు**

**సూర్య ముత్తారం**



రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన ముత్తార ం మండల కాంగ్రె స్ పార్టీ నాయకు లు. భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భం గా ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏలువాక కొము రయ్య, డైరెక్టర్లు లింగా రావు, అల్లం పాపయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, పింగిలి రవీందర్ రెడ్డి, కుక్కల చందు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల, ఉద్యోగుల భవిష్యత్తు నిర్మాణంలో

# ప్రాథమిక విద్య పునాదిరాయి లాంటిది

### - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కొత్తపల్లి**

కొత్తపల్లి, కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సి.బి.ఎస్.ఈ వేదికగా జరుగుతున్నటువంటి కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గన్నేరువరం మరియు వీణవంక మండలాల గవర్నమెంట్ ఉపాధ్యాయుల ట్రైనింగ్, రెండవ రోజులో భాగంగా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులను అద్భుతంగా తీర్చిదిద్దడంలో ప్రాథమిక ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని విద్యార్థులు ఉన్నత విద్యలో విజయం సాధించడంలో ప్రాథమిక విద్య పునాది లాంటిదని తెలియజేశారు.



అనుకున్న లక్ష్యాలు చేరుకోవడానికి ఆశించిన అభ్యసనా ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయ బృందం ఎల్లప్పుడూ అప్డేట్ అవుతుండాలని, ఇందులో భాగంగా ఈ వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వీటిని చక్కగా వినియోగించుకుని విద్యార్థులను ఆణిముత్యాలుగా తయారు తయారు చేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి జిల్లా యంత్రాంగం సదా ఎల వేళలా సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జార్జ్-సి.బి.ఎస్.ఈ విద్యాసంస్థల చైర్మన్ పి.ఫాతిమా రెడ్డి, సెక్టోరి యల్ ఆఫీసర్ K.అశోక్ రెడ్డి, ఎం,ఇ.ఓలు కరీంనగర్ రూరల్- K.రవీందర్, కొత్తపల్లి- T.ఆనందం, గన్నేరువరం- K.రామయ్య, వీణవంక-S.శోభారాణి, రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వైభవంగా రామాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

### - నేడు చిన్న జీయర్ స్వామి రాక

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో పాతవాడలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం బుధవారం వేద పండితులు ఆగమ శాస్త్ర ప్రకారం సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ప్రతిష్టను పురస్కరించుకొని బుధవారం దేవాలయంలో ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం, యాగశాల ప్రవేశం, వాస్తు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలకు, ధ్వజస్తంభానికి జలవివాసం, క్షీరదివాసం కార్యక్రమంను శాస్త్రుత్తంగా వేద పండితులు చెరుకుపల్లి శ్రీధరాచార్యులు, రామాచార్యులు,రాఘవాచార్యులు, నిఖిలాచార్యులు,లిఖిలాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు వేసి యాగశాలను నిర్మించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు సమర్పించారు.

**- నేడు రామాలయానికి చిన్న జీయర్ స్వామి రాక**



హుజురాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట ఉత్సవ విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడానికి ఈనెల 22వ తేది గురువారం రోజు శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి రానున్నారు. ఈ సందర్భంగా రామాలయంలో విమాన శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం జరుగునని, ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి వారు పాల్గొని అనంతరం భక్తులకు మంగళాశీస్సులు అందించనున్నారు. స్వామి వారి రాక సందర్భంగా హుజురాబాద్ పట్టణంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. దేవాలయాన్ని రంగురంగుల దీపాలతో అలంకరింపజేశారు. స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్యం కై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారని ఆలయ చైర్మన్ క్యాస చక్రధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు ఆకుల సదానందం, బుర్ర నటరాజ్, గట్టు మహదేవ్, కాసార్ల శ్రీహరి, యతిపతి అరుణ్ కుమార్, అకినపల్లి శ్రవణ్, క్యాస కమల్ కుమార్, చిదురల నాగరాజు, కరుణశ్రీ-కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపుతోనే కెసిఆర్‌కు నోటీసులు

### - మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**సూర్య - మానకొండూర్**

కెసిఆర్ పేరు బదనం చేయాలని కక్ష సాధింపుతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరంపై నోటీసులు ఇచ్చారని రసమయి బాలకిషన్ వెల్లడించారు.మానకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి దిగువకు కోటి ఎకరాలకు నీరు అందించిన అపర భగీరథుడు కేసీఆర్ అని, కెసిఆర్‌ను బదనం చేయాలని కాళేశ్వరం పిల్లర్లను నిర్మిస్తాలేరన్నారు.కక్షపూరితంగా కేసీఆర్ కు నోటీసులు పంపిస్తున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఆపడానికి అతని గురువు చంద్రబాబు నాయుడు కారణమని చెప్పుకొచ్చారు.



కేసీఆర్ ఉన్నపుడు కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు ఉండేది కానీ ఇప్పుడు ఇసుక లారీలు ఉన్నాయన్నారు.తప్పుడు నోటీసుల ద్వారా కేసీఆర్ కుటుంబాన్ని బధనం చేయాలని చూస్తున్నారని చెప్పారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్తారు అన్నారు, అకాల వర్షాల వల్ల వడ్లు కొట్టుకుపోతున్నయి కానీ వాటిని ఆదుకునే దిక్కు లేదని అన్నారు, అందమైన అమ్మాయిల మీద ఉన్న సోయి రైతుల మీద లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణను అమ్ముకునే పరిస్థితిలో కాంగ్రెస్ అధిష్టానం ఉందాన్నారు. తక్షణమే మూడు రోజుల్లో వడ్ల కొనుగోలు చేయాలని లేకపోతే రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, శాతరాజు యాదగిరి, పిండి సందీప్, బోడ శేఖర్, నెల్లి శంకర్,రాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

# టిప్పర్... స్కూటి ఢీ...

### - ఒకరు మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. డివియల్ కంపెనీకి చెందిన టిప్పర్ స్కూటీని ఢీకొన్న సంఘటనలో స్కూటీపై ప్రయాణం చేస్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడు కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రావణ్ కుమార్ అని, ప్రైవేట్ బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడని తెలిసింది. కాగా పోలీసులు టిప్పర్ డ్రైవర్‌ను అదుపులో తీసుకొని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా బీరన్న పెద్ద పండుగ ఉత్సవాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో గొల్ల కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప పెద్ద పండుగ ఉత్సవాలు బుధవారం రంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు బీరన్న పూజారుల వేషధారణ డప్పుచప్పుళ్ల నృత్యాలతో గొల్ల కురుమ కులస్తులు, మహిళలు భారీ ర్యాలీగా బీరన్న దేవాలయానికి చేరుకున్నారు. వీరన్న దేవాలయంలో పూజల అనంతరం గ్రామంలోని పోచమ్మ, మాంకాలమ్మ వెంకటేశ్వర ఆలయం, శివాలయం, భూలక్ష్మి మా లక్ష్మి, పెద్దమ్మ తల్లి, మడెలయ్య, ఎల్లమ్మ దేవాలయాల్లో దేవతామూర్తులకు పాలు, జలంతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ నీల మొండయ్య, వైస్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య యాదవ్, నీల కుమారస్వామి, కుల పెద్దలు నీల కుమార్, మర్రి రవీందర్, దాడ సమ్మయ్య, గెల్లు సమ్మయ్య, ముష్క ఐలయ్య, తొట్ల మల్లయ్య, దాడ శ్రీనివాస్, నీల ఓదెలు, రాజయ్య, ఎల్లయ్య, కొమురయ్య, సదయ్య, రాయమల్లు, కొమురయ్య, రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### - రూరల్ సిఐ కిషోర్

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండలంలో గల ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాప్స్‌లను బుధవారం రూరల్ సిఐ కిషోర్, ఇన్చార్జి ఎస్ఐ దీపక్ కుమార్ లు మండల వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు స్టాక్ రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాల విషయంలో పలు సూచనలు అందించారు. ముఖ్యంగా నకిలీ విత్తనాల అమ్మకం గురించి పలు హెచ్చరికలను జారీ చేశారు.

# హిందూ ఏక్తయాత్ర విజయవంతం చేయండి

### - బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ

**సూర్య, గన్నేరువరం**



హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ చేపడుతున్న హిందూ ఏకయాత్ర మే 22వ తేదీ గురువారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి ప్రారంభిస్తారు.కావున హిందూ బంధువులు మేధావులు కవులు కళాకారులు మహిళలు యువకులు ప్రతి ఒక్కరూ వచ్చి ఈ హనుమాన్ జయంతిని విజయవంతం చేయవలసిందిగా దయతో కోరుతున్నానని అన్నారు.బండి సంజయ్ అడుగులో అడుగు వేస్తూ ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై వేలాదిగా తరలిరండి.గ్రామాల నుండి మండలాల నుండి ప్రతి బూతు నుండి ఈ హిందూ బంధువులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని,కరీంనగర్‌లో జరిగేటువంటి హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరినీ కోరుతున్నానని అన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

**సూర్య, తిమ్మాపూర్**

నూతనంగా ఏర్పాటయిన అన్ని గ్రామపంచాయతీలకు పక్కా భవనాలు నిర్మిస్తామని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించతలపెట్టిన పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పంచాయతీలకు పక్కా భవనాలు నిర్మించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, ఇప్పటికే అనేక గ్రామపంచాయతీలకు కొత్త భవనాల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఆ క్రమంలో నర్సింగపూర్ పంచాయతీ భవన నిర్మాణానికి మహాత్మా గాంధీ జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) కింద 20 లక్షల రూపాయలు మంజూరు చేయించినట్టు ఆయన తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న పంచాయతీ భవనాలకు అన్నిహంగులు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల అభివృద్ధి అధికారి విజయ్ కుమార్. తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో సురేందర్, పంచాయతీరాజ్ ఏఈ ఎ.సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, పోలంపల్లి మాజీ సర్పంచ్ బుడిగె కొండయ్య, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, పెరుక రవీందర్, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గంకిడి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతి రెడ్డి, మామిడి అనిల్, రెడ్డి గాని రాజు, మెరుగు మోహన్, బి.సంపత్, చిరుతల యాదగిరి, కనకం మొండయ్య, యాదగిరితోపాటు పోలంపల్లి, నర్సింగపూర్ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిభావం వైపు.. యువత అడుగులు..!

## - పెరుగుతున్న ఆధ్యాత్మిక చింతన - గ్రామాల్లో అంజన్న దీక్షా పరుల సందడి.

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

రోజు రోజుకు యువతలో భక్తిభావం పెరిగి.. ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులు వేస్తున్నారు.. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ.. గ్రామీణ ప్రాంతాల యువకులు అంజన్న సేవలో తరిస్తున్నారు.. ఉదయము సాయంత్రము సరదాలు షికారులతో సంతోషంగా గడుపుతూ యువత ఫోన్ పట్టుకొని వేలాపాలనగా ఫేస్ బుక్, చాటింగులతో బిజీగా ఉంటూ, పాశ్చాత్య సంస్కృతి మోజులో పడి కనిపిస్తున్న యువతలో ఆధ్యాత్మిక భక్తి భావము పెరిగి క్రమశిక్షణ తో నేటితరం కొందరు యువకుల్లో ఆధ్యాత్మిక భావన కలగడం ఎంతో సంతోషదాయకం. తోటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ పూర్తి భిన్నంగా క్రమశిక్షణతో భక్తి మార్గం పెంచుకుంటు సాత్విక జీవనం వైపు మక్కువ చూపుతున్నారు. ఆధ్యాత్మిక తత్వబుద్ధిని కలిగి దీక్షలో తన్మయత్వాన్ని



పొందుతున్నారు.

**- హనుమాన్ దీక్షల సందడి..**

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో గత కొద్ది రోజుల నుండి వందలాది మంది భక్తులు మాలాధరణ చేశారు. కోరుకున్న మొక్కులు తీరున్నాయనే నమ్మకంతో యువకుల్లో భక్తి భావం పెరుగుతోంది. ఒక్కొక్క భక్తుడు ఆంజనేయ మాలను మండల,అర్థ మండల దీక్షలు చేపట్టారు. ఒక్కొక్కరు కన్య స్వాముల నుండి మొదలుకుంటే గురు స్వాముల వరకు దాదాపు 10 నుండి 12 ,15 సార్లు మాల ధరించినట్లు భక్తులు పేర్కొన్నారు. మాలాధరణ ధరించిన భక్తులు వారి ఇండ్లలో స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. మాల ధరించిన వారికి పుణ్యం వస్తుందనే భావం కూడా భక్తుల్లో నెలకొంది ప్రతీ సంవత్సరం అంజన్న మాల ధరిస్తున్నాను.ప్రతీయేటా మాల వేయడంతో సంతృప్తితో పాటు దైవమార్గం నడిచేందుకు ఎంతగానో తోడ్పడుతుందని. ప్రతీరోజు హనుమాన్ చాలిసాతోపాటు ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు స్వాములు తెలుపుతున్నారు. క్రమశిక్షణతో పాటు పెరుగుతున్న భక్తి భావన ఆధ్యాత్మిక భావనలో నిమగ్నమవుతున్నారు. ఈ నేపథ్యంలో హనుమాన్ దీక్షలను స్వీకరించిన యువత కఠోరమైన దీక్ష నియమాలు పాటిస్తున్నారు.

### భక్తి భావము పెంపొందుతుంది.

**- ముంజాల శ్రీనివాస్ (గంగారం).**



హనుమాన్ దీక్ష చేపట్టడంతో వ్యసనాలకు దూరంగా ఉండడంతో పాటు నిగ్రహ శక్తి పెరుగుతూ క్రమశిక్షణ అలవాటు పడి భక్తి భావము పెంపొందుతుంది.ఆరోగ్యం బాగుండడంతో పాటు 21 రోజుల పాటు దైవ నామ స్మరణలో గడపడం వలన ప్రశాంతత చేకూరుతుంది. గత తొమ్మిది సంవత్సరాల నుండి హనుమాన్ దీక్ష చేపడుతున్నాను ఉదయము సాయంత్రము పూజలు భజనలు చేయడం వలన మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది.

### సన్మార్గంలో నడిపిస్తుంది.

**- ముష్కే రవి (ఊషన్నపల్లి)**



భక్తితో స్వీకరించే హనుమాన్ స్వామి దీక్ష సన్మార్గంలో నడిపిస్తుంది హనుమాన్ సేవలో చాలా సంతృప్తి కలుగుతుంది. అందరం ఒకచోట కలిసి భక్తి గీతాలు, భజనలతో తన్మయం పొందుతున్నాము. మంచి ఆహారపు అలవాటు అలవడుతాయి. దీక్షతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చు. గత పది సంవత్సరాల నుండి దీక్ష చేపడుతున్నాను. ఆంజనేయుని ధ్యానించడం వల్ల మనోధైర్యం కలుగుతుంది.

# 40 యేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న

## - 14 సార్లు పోటీ చేసిన కాంగ్రెస్ పార్టీలో అత్యధికంగా గెలిచింది నేనే ఓడింది నేనే - ప్రభుత్వ భూములు కాపాడిన

## - సహనం కోల్పోయి మాట్లాడటం లేదు - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాజకీయంగా అత్యధికంగా బీ ఫారం తీసుకోవడం ఎంత అనుబంధం ఉంటే వస్తుందని, 14 సార్లు పోటీ చేసిన అత్యధికంగా గెలిసింది నేను, ఓడింది నేను అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కు కౌంటర్ వేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో బుధవారం విలేకరుల సమావే శంలో మాట్లాడారు. గాంధీభవన్లో స్థానిక ఎమ్మెల్యే అంశం చర్చకు రావడంతో చట్ట సభల కు ఎంపికయ్యే అభ్యర్థులు ఏ పార్టీ వారు అనేది స్పీకర్ మాత్రమే చెప్పగలరు అని చెప్పాను. నేను ఏదో సహనం కోల్పోయిన, అసహనంగా మాట్లాడుతున్న అంటున్నారు. నేను ఎక్కడ సహనం కోల్పోయిన అని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన 40 ఏళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న అన్నారు. అత్యధికంగా బీ ఫారం పొందడం కాంగ్రెసు పార్టీతో నాకు ఉన్న అనుబంధం తెలియజేస్తుంది అన్నారు. పార్లమెంట్ లో ఏ పరిస్థితిలో పోటీ చేయాల్సి వచ్చింది తెలియదా అని ప్రశ్నించారు. నేను గెలిసిన ఏ ఎన్నికల్లో అయినా జగిత్యాలలో మెజార్టీ వచ్చింది అన్నారు.




ప్రజల సమస్యల కోసం పాటుపడుతున్నానని ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తూ బీ ఆర్ ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు వ్యతిరేకించిన ఒకే ఒక్కడిని అన్నారు. నేను వ్యక్తిగత ప్రయోజనాలతో ఎన్నడూ అధికార పార్టీ తో అంటకాగేందుకు ప్రయత్నం చేయలేదు అన్నారు. అభివృద్ధి అంటే డబుల్ బెడ్రూమ్ మినహా ఏది కనపడదా, కవిత జగిత్యాల లో మా ఎమ్మెల్యే సంజయన్న అని అన్నది నిజమా అబద్దమా అని ప్రశ్నించారు. జగిత్యాలలో మెడికల్ కళాశాల ఏర్పాటు సాధారణం. జిల్లాకో మిషన్ కాకతీయ అనేది ఒక పాలసీ అన్నారు. స్థలాన్ని కాపాడిన అంటే బస్ డిపో ఎలా పెట్టారు. సబ్స్టేషన్ ఎలా ఏర్పాటు చేశారు అంటే అది పబ్లిక్ అవసరాల కోసం ఏర్పాటు చేశామని వివరించారు.నా పార్టీ కార్యాలయం కోసం నేను ఎన్నడూ చేయలేదు. బీఆర్ఎస్ పార్టీ కార్యాల యం కోసం ఎకరం భూమి కేటాయించు కున్నావా లేదా అని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. యావర్ రోడ్డు వెడల్పు కోసం తీర్మానం చేస్తే తొక్కి పెట్టారన్నారు. టీ డీ అర్ తెరపైకి తీసుకు వచ్చారు.అందరినీ ఒప్పించి, మెప్పించి యావర రోడ్డు వెడల్పు చేసిన. ఉన్నది మాట్లాడితే ఉలిక్కి పడుతావా అన్నారు.ఉన్న పార్టీలు అన్ని నీవే జనతా పార్టీ, ఎక్కడ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నీది అని, కవిత సంజయ్ ను గెలిపించేందుకు కాలుకు బట్ట కట్టుకుని గెలిపించింది. అంతర్ గాంలో ఎంత మెజార్టీ తీసుకు వచ్చినవి చెప్పాలి అన్నారు. నర్సింగ్ పూర్ లో గత ప్రభుత్వంలో 100 ఎకరాలు అన్యాక్రతం అయితే ఉలుకు లేదు పలుకు లేదు నేను ప్రభుత్వ భూమిని కాపాడిన ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు వెడల్పు చేసినావు. వ్యక్తిగత ప్రయోజనాలకోసం కాళ్లల్ల కట్టే పెట్టీ, అభివృద్ధి కోసం అంటే ఎలా అని నిలదీశారు.

# హిందూ ఏక్తా యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం నాడు కరీంనగర్ పట్టణంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్ర శోభా యాత్ర రూట్ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ పరిశీలించారు. ఈ యాత్రకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.హిందూ ఏక్తా యాత్ర సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకున్నామని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు. బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని ఆదేశించారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని పోలీస్ కమీషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ స్వామి , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , సృజన్ రెడ్డి , ఖరీము ల్లా ఖాన్ తదితర పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# 18 వ వార్షికోత్సవ వేడుకలు

## - వార్షికోత్సవం సందర్భంగా ఎన్నికల నిర్వహణ

**సూర్య, తిమ్మాపూర్**

బుధవారం తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్లో మహత్మనగర్ మహిళ పొదుపు సహకార సంఘం 18వ వార్షికోత్సవ వేడుకలు జరిపారు. ఇట్టి కార్యక్రమంలో సహకార సంఘానికి సంబంధించి ఎన్నికలు కూడా నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎన్నికలలో కేతిరెడ్డి ప్రేమలతను అధ్యక్షురాలిగా, బైరి శారదను ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా పొదుపు సహకార సంఘం సభ్యురాళ్ళు, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తొలగించి...డ్రైనేజీ శుభ్రం చేశారు...

**సూర్య గంభీరావుపేట**



సూర్య ఎఫెక్ట్



గంభీరావుపేట మండల కేంద్రంలోని బీసీ డబల్ బెడ్ రూమ్ కాలనీలో మురుగునీరు తిష్ట వేసి డ్రైనేజీ కాలవల శుభ్రం చేయక మురుగునీరు ముందుకు వెళ్లడం లేదని కాలనీవాసులు ఆందోళన చెందడంతో " డ్రైనేజీ కాలువలు ఇలా.. మురుగు ముందు కెళ్లేదెలా..? బీసీ డబల్ బెడ్ రూమ్ కాలనీలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తా చేదారం " అనే" శీర్షిక"న బుధవారం సూర్య దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గ్రామపంచా యతీ అధికారులు స్పందించి కాలనీలో పేరుకుపోయిన చెత్త చేదారంతో పాటు డ్రైనేజీ కాలువలు శుభ్రం చేయించారు. దీంతో ఎన్నో రోజులుగా మురుగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న మాకు " సూర్య " అండగా నిలిచి సమస్య పరిష్కారం కొరకు కృషి చేసినందుకు పలువురు కాలనీవాసులు అభినందనలు తెలిపారు.

# ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం

## - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

## - యాంటీ టెర్రరిజం డే ర్యాలీని ప్రారంభించిన కేంద్ర మంత్రి

**సూర్య కరీంనగర్**



ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్దంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్దమయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతో పాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. 'ఉగ్రవాద వ్యతిరేక దినం' సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించినారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశాం.పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయి. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్దంగా ఉండటం సంతోషకరం అని అన్నారు.యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉంది అని అన్నారు.

# శ్రీరామ భక్త పరాయణుడు హనుమాన్ జన్మదినోత్సవం

**- అత్యంత బలశాలిగా,రాంబంటుగా భక్తులు నిత్యం కొలిచే ఆంజనేయుని జన్మదినం సందర్భంగా చిరు కథనం...**

**సూర్య, జూలపల్లి**

హనుమాన్ జన్మదినోత్సవం హనుమంతుడు శ్రీమహా విష్ణువు అవతారమైన శ్రీరాముని యొక్క భక్త పరాయణుడిగా పరిగణించబడ్డాడు. అతని అచంచలమైన భక్తికి విస్తృతంగా ప్రసిద్ధి చెందాడు అతను బలానికి చిహ్నంగా గౌరవించబడ్డాడు. చెడుపై విజయం సాధించి రక్షణ కల్పించే సామర్థ్యం ఉన్న దేవునిగా హను మంతుని పూజిస్తారు. ఈ పండుగ రోజున హనుమంతుని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. భక్తులు అతని రక్షణ ఆశీర్వాదాలను కోరుకుంటారు. దేవాలయాలకు వెళ్లి ఆయనను పూజిస్తారు. ఆయనను పూజించే భక్తులు హనుమాన్ చాలీసా, రామాయణం అంటే పురాణ గ్రంథాల నుండి చదువుతారు భక్తులు దేవాలయాలను సందర్శించి హనుమంతుని మూర్తి నుండి ఆయన నుదుటిపైనున్న సింధూరాన్ని పూసుకుంటారు. పురాణాల ప్రకారం హనుమంతుడు సీత తన నుదుట్టిపై సింధూరం పూసుకున్నట్లు కనుగొన్నప్పుడు అతను ఆచారాన్ని గురించి తెలుసుకుంటాడు అలా చేయడం వల్ల తన భర్త రామునికే దీర్ఘాయుష్షు లభిస్తుందని ఆమె సమాధానమిచ్చింది. అప్పుడు హనుమంతుడు తన శరీరం అంతా సింధూరం పూసుకున్నాడు తద్వారా రామునికి అమరత్వాన్ని నిర్ధారిస్తాడు అలాగే హనుమంతుడిని మనసులో ఉంచుకొని ధ్యానం చేసే వ్యక్తికి బజరంగబలి ఆశీస్సులు ఎల్లప్పుడూ లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు. వారి జీవితంలోని అన్ని కష్టాలు, సమస్యలు తొలగిపోయి వివిధ అద్భుతాలు దారితీస్తాయని భక్తుల ప్రగాఢ నమ్మకం.






### - హనుమంతుని జన్మ వృత్తాంతం

ఒకనాడు అంజీర అను గొప్ప సాధువు ఇంద్రుని వద్దకు వెళ్లాడు ఇంద్రుడు నర్తకితో అంజీరాకు స్వాగతం పలుకుతాడు. నృత్యాన్ని చూడడం ఇష్టం లేని సాధువు పరమాత్ముని ధ్యానంలో లీనమయ్యాడు. ఈ విష యం గమనించిన ఇంద్రుడు,నర్తకి నృత్యం ఎలా ఉందని ప్రశ్నించారు.తాను పరమాత్ముని ధ్యానంలో ఉన్నట్లు గ్రహించారు దీంతో నృత్య కారిణి అవమానంగా భావించి నిరోత్సాహంతో అంజీరాను దుర్భాషలాడి అవమానిస్తుంది. కోపోద్రిక్తుడైన అంజీర నీవు స్వర్గం నుంచి భూమికి పోతావు ఆడ కోతివై పుట్టి కొండలలో ఉన్న అడవుల్లో జీవిస్తావని శపిస్తాడు వెంటనే నర్తకి క్షమాపణలు చెప్పి క్షమాభిక్ష వేడుకొంది. శాంతించిన అంజీర నీకు పరమాత్ముని ఆరాధించే గొప్ప భక్తుడు పుత్రునిగా జన్మిస్తాడు.ఎప్పుడూ పరమాత్ముని సేవలోనే ఉంటాడని ఉపశమనం కల్పిస్తాడు. నృత్యకారిణి వానరరాజైన కుంజరకు కుమార్తెగా జన్మిస్తుంది తరువాత కుంజర ప్రవతసుడైన కేసరిని వివాహమాడి మహిమాన్విత గుణసంపన్నుడైన, శ్రీరామ భక్తుడైన హనుమంతునికి శివ వాయుదేవుల ఆశీస్సులతో జన్మనిచ్చింది.

### - హనుమంతుని స్వామి భక్తి

హనుమంతుడు అనంత శక్తి పరాక్రమవంతుడైనప్పటికీ శ్రీరాముని సేవలో గడపడానికే అత్యంత ప్రాధాన్యత ఇచ్చాడు.శ్రీరామునికి తన మనసే మందిరంగా చేసి కొలిచిన హనుమంతుడు తన గుండెను చీల్చుకోగా సీతారాముల దర్శనం ఇచ్చారంటే అది హనుమంతుని స్వామి భక్తికి పరాకాష్ట కావున భక్తాదులు హనుమన్ జన్మదినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకొని ఆయన ఆశీస్సులు పొందాలని ఆశిద్దాం.

# గైర్హాజరు లేకుండా విధులు నిర్వహించాలి

**- కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత**

**- జిఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ–2 ఏరియా జిఎం కార్యాలయం నందు కారుణ్య నియామకాల్లో భాగంగా చనిపోయిన / మెడికల్ ఇన్వాలిడేషన్ అయినటువంటి 18 మంది మాజీ ఉద్యోగుల వారసులకు బుధవారం ఆర్జీ–2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారికి ఆర్జీ–2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. గైర్హాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో, భూగర్భ గనుల్లో అన్ని రకాల వృత్తులను నేర్చుకొని సీనియర్ ఉద్యోగుల సూచనలు అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయాలని, వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం %c% ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్ కుమార్, డీజీఎం (పర్సనల్) %c% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డీజీఎం ఐఇ మురళీకృష్ణ, డివైపిఎం వంశీధర్, నాయకులు అన్నరావ్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు పాల్గొన్నారు.

# ఎల్ఓసీ అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఐటీ ,పరిశ్రమలశాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండలం లోని కమాన్ పూర్ రాంనగర్ కు చెందిన గుర్రం వైష్ణవి కి రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేసి ఇప్పించారు. కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్ గ్రామం రాంనగర్ కు చెందిన గుర్రం వైష్ణవి కి రూ.2 లక్షల ఎల్ఓసీ అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సిఎంఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 2 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. ఎల్ఓసీ 2 లక్షల రూపాయలు మంజూరు చేయించి అండగా నిలిచిన మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అసత్య ఆరోపణలతో అభివృద్ధి జరగదు

**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**- ధర్మారం లో జరిగిన సంఘటన పై ఘాటుగా స్పందించిన మాజీ మంత్రి**

**సూర్య, ధర్మారం**




ధర్మారంలో మంగళవారం నాడు జరిగిన సంఘటనపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఘాటుగా స్పందించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ధర్మారం మండలంలో జరిగిన సంఘటను ప్రజలందరూ గమనిస్తున్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధి జరగలేదని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం ధర్మపురి ఎమ్మెల్యే విప్ చేసిండ్ దానికి దీటుగా సమాధానం చెప్పడం కోసం మంగళవారం ధర్మారంలో వందలాదిమంది కార్యకర్తలు వచ్చి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి జరిగిందో ప్రెస్ మీట్ పెట్టి చెప్పే ప్రయత్నంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను మాట్లాడకుండా ప్రెస్ మీట్ జరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దౌర్జన్యం చేసిన పరిస్థితిని సమాజమంతా చూసిందన్నారు.అదేవిధంగా నిన్న సాయంత్రం మళ్ళీ ధర్మపురి ఎమ్మెల్యే వచ్చి ప్రెస్ మీట్ పెట్టి నా పైన రకరకాల ఆరోపణ చేయడం జరిగిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్మణ్ కుమార్ నా ఆస్తులపై విచారణ జరిపిస్తా అన్నాడు. విచారణకు స్వాగతిస్తున్నానని అన్నారు.ఈ సందర్భంగా ధర్మపురి ఎమ్మెల్యే తనపై చేసిన ఆరోపణ కచ్చితంగా నిర్దిష్టమైన విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.30 సంవత్సరాల సుదీర్ఘమైనటువంటి రాజకీయ జీవితం గడిపి ప్రజలతో సాధారణంగా ప్రజలతో కలిసి మెలిసి మమేకమై పని చేసిన నన్ను ఆరు సార్లు ప్రజలు ఆశీర్వదించిన సంగతి లక్ష్మణ్ కుమార్ నీకు తెలియదా..? అని ప్రశ్నించారు.అభివృద్ధి పై ప్రజలు ప్రశ్నిస్తే తప్పించుకోవడం కోసం నాపై రకరకాల ఆరోపణలు చేస్తున్నావ్. నా కుటుంబంపై, ఆస్తులపై ఆరోపణలు చేస్తున్నావ్ కచ్చితంగా ఆస్తులపై విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ధర్మపురి నియోజకవర్గంలో ఏ గ్రామంలో మండలం లో నేను ఏ విధంగా అభివృద్ధి చేసానో ప్రజలందరికీ తెలుసు..! ప్రజా జీవితంలో గొప్పగా ఉండే ప్రయత్నం చెయ్.. ఈ చిల్లర మాటలు మానుకో..అని ఎప్పటికైనా న్యాయం ధర్మమే గెలుస్తుందని హితవు పలికారు.

# మాజీ ప్రధాని వర్ధంతి వేడుక

**సూర్య, పెగడపల్లి**



భారత మాజీ ప్రధాని స్వర్గీయరాజీవ్ గాంధీ వర్ధంతిని వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రాజీవ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ ఇంటర్నెట్ సేవ తీసుకొచ్చిన మహానుభావుడు రాజీవ్ గాంధీ రాజీవ్ గాంధీ యొయని, పలు సంస్కరణలతో భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రామిగా నిలిపిన మహానేతయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్ గౌడ్, నాయకులు కదారి తిరుపతి, పవన్ రెడ్డి, తడగొండ లక్ష్మణ్, అంజి నాయక్, కుంచె రాజేందర్, కొమురయ్య, బలుసు మురళి, శ్రీధర్, ఉప్పుల రవీందర్, జలేని వంశీధర్ రావు, బొడ్డు రమేష్ దుర్గాప్రసాద్, మల్యాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సుందరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలంలోని జూలపల్లి గ్రామపంచాయతీ అంబేద్కర్ నగర్ లోని పేద కుటుంబానికి చెందిన ఇరుగురాల బాణయ్య కూతురు వివాహానికి, అలాగే నాగారం గ్రామ పంచాయతీ పరిధిలోని బొడ్డుపల్లి సతీష్–రాజ్యలక్ష్మి కూతురు వివాహానికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్, కమాన్పూర్ మండల మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, కుక్క ప్రసాద్, గుంజపడుగు నవీన్, దండె తిరుపతి, చెన్నోజు చంద్రశేఖర్ తో పాటు నర్సింగం, ఓదెలు, లక్ష్మయ్య, పర్వతాలు, ఎంకటి, నడిగొట్టు సంపత్, సురేష్, పోట్ల సది, శంకర్, పంతకాని రవి, మేదరి రమేష్, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కరీంనగర్ భరోసా కేంద్రాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమీషనర్

**సూర్య, కరీంనగర్**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ బుధవారం కరీంనగర్ కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్, జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించడంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్సై అనూష తదితర సభ్యులు పాల్గొన్నారు.



# కొండగట్టు ఆలయానికి హనుమాన్ భక్తుల పాదయాత్ర

**సూర్య జూలపల్లి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో నేడు జరిగే హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా కాలినడకన మంగళవారం సాయంత్రం బయలుదేరిన కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన 36 మంది హనుమాన్ మాలదారులు బుధవారం ఉదయం జూలపల్లి మండల కేంద్రానికి చేరుకొని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి ఆలయంలోనే భిక్ష స్వీకరించి విశ్రాంతి తీసుకుని సాయంత్రం పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా సూర్య ప్రతినిధి భక్తులతో ముచ్చటించగా గత 25 సంవత్సరాలుగా పాదయాత్ర కొనసాగిస్తున్నామని జూలపల్లి గ్రామా హనుమాన్ దేవాలయ చైర్మన్ చొప్పరి రాజు తెలిపారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కొండగట్టు ఆలయం.ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోరికలు తీరుస్తున్నాడు అనేది భక్తుల ప్రగాఢ



నమ్మకం ఐతే హనుమాన్ దీక్ష తీసుకొన్నవారు మండల కాలం దీక్షను కఠిన నియమాలు పాటిస్తూ ఉంటారు..మాల విరమణ చేయాలంటే.. అంజన్న భక్తులు తమ గ్రామం నుండి ఎక్కువగా పాదయాత్ర ద్వారా కొండగట్టుకు చేరుకొని అక్కడ స్వామి వారిని దర్శించుకొని మాల విరమణ చేస్తామని అన్నారు.స్వామి మాల వేసుకున్న భక్తులు ఎక్కువగా కాలినడకన అంజన్నను దర్శించుకోవడానికి ఇష్టపడతమని ఎందుకంటే హనుమంతుని అంత బలశాలి కావాలని ఆ అంజన్న కరుణ మనపై ఉండాలంటే ఇలా నడక ద్వారా రావడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.జై హనుమాన్,జై శ్రీ రామ్ అంటూ ఒక గుంపుగా బయలు దేరి పాదయాత్ర చేయడం రామనామ స్మరణతో రామదూత దగ్గరకి చేరుకోవడం మాకెంతో ఆనందాన్నిస్తుందని దీక్షాపరులు అంటున్నారు.పల్లెవాసుల్ని వ్యసనాల నుంచి దూరం చేస్తున్న ఆధ్యాత్మికత పల్లెల్లో హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు తమకున్న చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో నడిచేందుకు ఆధ్యాత్మికత ఎంతగానో సహకరిస్తుందని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన పునర్నిర్మాణ సంకల్పకులు నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నల్ల మనోహర్ రెడ్డి సూచించారు. పాదయాత్రలో చొప్పరి శ్రీకాంత్, వంశీ,అనవేని ఆంజనేయులు,పడాల అరవింద్, కొమ్ము లక్ష్మీనారాయణ,గుండేటి సమ్మయ్య,కుంభం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# ప్రాతినిధ్య సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ప్రాతినిధ్య సంఘం అయినటువంటి సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ప్రతినిధులతో బుధవారం జిఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావుతో ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో ఏరియాలోని క్యాంటీన్లలో, జి.యం కార్యాలయంలోని విభాగాలలో ఎ.సి. లు అమర్చడం, సెంటినరీకాలనీ లో ముద్దగన్నేరు చెట్లు, ఎండిపోయిన చెట్ల కొమ్మలు తొలగించడం, స్విమ్మింగ్ పూల్ ప్రహరీ గోడ ఎత్తు పెంచి, సి2 క్వార్టర్స్ పక్కన గేట్ అమర్చడం, స్విమ్మింగ్ పూల్ కోసం క్రొత్త




మోటార్లు కొనుగోలు చేయడం, డ్రైనేజీ గార్డ్స్ ఏర్పాటు చేయడం, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్ పునరుద్ధరించడం, సి.హెచ్.పి. లో టెండాల్ యాక్టింగ్ మస్టర్లు ఉన్న వారికి పదోన్నతి కల్పించడం, సి.హెచ్.పి.లో ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు సన్మానం, యోగా చేసుకోవడానికి షెడ్ ఏర్పాటు చేయడం, ఓసీపీ-2 వర్క్ షాప్, క్యాంటీన్ ఆవరణలో ఉన్న డ్రైనేజ్ కాలువలను మరమ్మతు చేయడం, ఓసీపీ- 1,2 లో ఉన్న ఎ.సి. లను మరమ్మతు చేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో నూతన క్యాప్ ల్యాంప్లను కొనుగోలు చేయడం లాంటి పది అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు ఎ.రామారావు, సాయికృష్ణ, బి.శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జియం బి.వి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జంగేటి రాజశేఖర్, ప్రవీణ్ వి.ఫొంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వర రావు, అధికారులు చంద్ర శేఖర్, జి.వి.సత్యనారాయణ, మతీన్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి

## - ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని డిపోకు క్రాస్ రోడ్ వద్ద రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి సేవ చేశారని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కానీ దేశ ప్రజలు కానీ వారి సేవలను మర్చిపోలేరని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, సొల్లు బాబు, పుష్పలత, ఆలేటి సుశీల, మహేందర్ గౌడ్, బండారి సదానందం, రాధ, మిడిదొడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆంజనేయ స్వామి మాలదారులకు పండ్లు, మంచినీరు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**

హనుమాన్ మాల విరమణకు పాదయాత్రగా వెళుతున్న స్వాముల కోసం ఏర్పాటుచేసిన దీక్షా శిబిరం మూడవ రోజు కొనసాగింది. పండ్లు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను



పట్టణంలో యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు అందించిన సహకారంతో స్వాములకు పంపిణీ చేశారు. బుధవారం హనుమాన్ మాలదారులు కాటారం, భూపాలపల్లి నుండి కొండగట్టుకు పాదయాత్రగా వెళుతున్న క్రమంలో పలువురు స్వాములు కాళ్లకు బొబ్బలు కట్టి నడవలేని స్థితికి చేరుకొని సొమ్మసిల్లి పోవడంతో ఫౌండేషన్ సభ్యులు తక్షణమే స్వాముల వద్దకు చేరుకొని నడవలేని వారిని స్థానిక ప్రభుత్వా సుపత్రికి తరలించి చికిత్సను అందించారు. పాదయాత్ర గా వెళుతున్న స్వాములకు వాటర్ బాటిల్ అరటి పండ్లు డ్రై ఫ్రూట్స్ అందజేశారు. పట్టణ శివారులో 22 వరకు హనుమాన్ దీక్ష స్వాముల కోసమే శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు యువసంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ తెలిపారు.

# హుస్సేన్ మియా వాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని హుస్సేన్ మియా వాగుపై రూ.5 కోట్ల నిధులతో నూతన వంతెన నిర్మాణానికి బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు.మండల కేంద్రం నుండి ఉమ్మడి జిల్లా కరీంనగర్ వెళ్లే రహదారిలో హుస్సేన్ మియా వాగు పై ఉన్న లో లెవెల్ వంతెన ప్రతి సంవత్సరం అధిక వర్షాలతో మునిగిపోవడంతో మండలం ద్వీపకల్పంగా మారి పలు గ్రామాలకు రాకపోకలు తెగిపోతున్నాయి. హై లెవెల్ వంతెన నిర్మాణం వల్ల ద్వీపం నుండి బయటపడి వివిధ గ్రామాలతో సంబంధాలు మెరుగుపడతాయని ఎమ్మెల్యే అన్నారు.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి, ఆర్థిక శాఖ మంత్రికి , పంచాయితీ రాజ్ శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్, సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు లోక జలపతి రెడ్డి,పొట్టాల శంకరయ్య,గడ్డం కిష్టారెడ్డి,బండి స్వామి,కళ్లెం కృష్ణారెడ్డి, సిరికొండ కొమురయ్య,గౌస్ పాష,ఫకీర్ మహమ్మద్, ఆర్అండ్ బి ఈ ఈ బావ్ సింగ్, జే ఈ సింధూరి, ఆర్ఐ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్యుకేషనల్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరించిన సిపి

**సూర్య కరీంనగర్**



తెలంగాణ విద్యా సమితి టెక్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో జూన్ 8వ తేదీన రాష్ట్ర కన్వెన్షన్ సెంటర్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కరీంనగర్లో జరగబోయే ఎడ్యుకేషనల్ ఫెయిర్ కు సంబంధించిన పోస్టర్ ను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యా సమితి సంస్థ కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ లు శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణా తో పాటు ఇతర రాష్ట్రాల నుండి ప్రముఖ యూనివర్సిటీలు పాల్గొననున్నారు. విద్యార్థుల నేరుగా వారికి నచ్చినా యూనివర్సిటీ /కాలేజీలో అడ్మిషన్స్ పొందవచ్చు. ఈ అవకాశాన్ని కరీంనగర్ పరిసర ప్రాంత విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణా విద్య సమితి కరీంనగర్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ కొరడం జరిగింది.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**- సుడా నిధులతో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన**

**సూర్య కరీంనగర్**



మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ డిసిసి కార్యాలయం తోపాటు నగరంలోని రాజీవ్ చౌక్ వద్ద కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి 15లక్షల రూపాయల సుడా న్నిధులతో త్వరలో ఏర్పాటు చేయనున్న రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహానికి శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి నగర మున్సిపల్ కమిషనర్ చాహత్ బాచ్ పేయ్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించినారు.అనంతరం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో ఆరేపల్లి మోహన్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గడ్డం విలాస్ రెడ్డి పులి ఆంజనేయులు గౌడ్ శ్రావణ్ నాయక్ వెన్న రాజమల్లయ్య నిహాల్ అహ్మద్ ఎండి అజీమ్ కామరెడ్డి రామ్ రెడ్డి కలువల రాంచందర్ వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ అహమ్మద్ అలీ కుర్ర పోచయ్య ఆకుల నరసయ్య మామిడి సత్యనారాయణ రెడ్డి మహమ్మద్ చాంద్ ఆనంద్ కుమార్ కుంబాల రాజకుమార్ జీడి రమేష్ ములకల కవిత యోనా వెన్నం రజిత రెడ్డి జ్యోతి రెడ్డి వాసాల రవీందర్ హస్త పురం తిరుమల ముస్తాక్ జొన్నల రమేష్ ఎలగందుల మల్లేశం మేతరి శ్రీనివాస్ బత్తిని చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాట్లు

**సూర్య కరీంనగర్**

కాళేశ్వరం సరస్వతి పుష్కరాల సందర్భంగా వరంగల్ రీజియన్, కరీంనగర్ రీజియన్, అదిలాబాద్ రీజియన్, ఖమ్మం రీజియన్ మరియు వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపబడుతున్నాయి. భక్తుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి రవాణా సౌకర్యం అందించేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. ఈ ప్రత్యేక బస్సులకు ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఈ సేవలను వినియోగించు కుంటున్నారు. పుష్కరాల సమయంలో భారీగా ఏర్పడుతున్న ట్రాఫిక్ను క్లియర్ చేయడంలో,ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించడంలో డ్రైవర్లు, కండక్టర్లు ఎంతో కృషి చేస్తున్నారు. వారికీ అభినందనలు తెలపడం జరుగుతుంది. టీజీఎస్ఆర్టీసీ భక్తుల రద్దీకి అనుగుణంగామరిన్ని ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తీసుకురా వడానికి సిద్ధంగా ఉంది.తాత్కాలిక బస్ స్టేషన్ నుండి సరస్వతి ఘాట్ దాకా ఉచిత బస్సులు సింగరేణి వారి సౌజన్యం తో భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఉచిత బస్సులను నడుపుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఈ ప్రత్యేక సేవలు నడిపిస్తున్నట్టు అధికారులు తెలిపారు.బస్సుల నిర్వహణను ఆర్ఎం వరంగల్ రీజియన్ విజయ భానుపర్యవేక్షిస్తున్నారు. బస్సుల ఆపరేషను సమర్థవంతంగా నిర్వహించేందుకు సీనియర్ అధికారులను 24x7 విధులు నిర్వర్తియతున్నారు. ప్రతి రోజు 600 కంటే ఎక్కువ సింగిల్ ట్రిప్పు నడుపుతూ, సుమారు 30,000 మంది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు తరలిస్తున్నాము.ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సు తాత్కాలిక బస్ స్టేషన్ నుండి బయలుదేరి సరస్వతి ఘాట్ వరకు వెళుతుంది. ఈ సేవలు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.అలాగే, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలకు గురి కాకుండా ఉండేందుకు టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసింది. అవసరమైన సందర్భాలలో టీజీఎస్ఆర్టీసీ వైద్యులతో ప్రయాణికులకు వైద్య సహాయం అందిస్తున్నారు.ప్రయాణికులు తమ సొంత వాహనాలను వినియోగించకుండా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలని, అలాగే "మహాలక్ష్మి పథకం" ద్వారా ఉచితంగా, సుఖంగా ప్రయాణించవచ్చని వరంగల్ ప్రాంతీయ మేనేజర్ సూచించారు. తమ వాహనాలను తీసుకురావడం వలన ట్రాఫిక్ జామ్లు ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల ఆర్టీసి బస్సుల్లో త్వరగా గమ్యస్థానాలకు చేరుకుని, ప్రమాదాల నుండి దూరంగా ఉండవచ్చని ఆయన తెలిపారు.

# హనుమాన్ దీక్ష పరులకు VNRఫౌండేషన్ చల్లని నీరు పంపిణీ

**-ప్రారంభించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి**


**సూర్య కరీంనగర్**



సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని, ఆ భగవంతుని ఆశీస్సులు అన్ని విధాలుగా మనకు ఉంటాయని VNR ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లిలో హనుమాన్ దీక్షాపరుల, భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసినటువంటి చల్లని నీరు పంపిణీ కేంద్రాన్ని దిక్షాపరులతో, సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెదలాలని, సోదర భావాన్ని పెంపొందించుకొని అభివృద్ధి వైపు పయనించేందుకు కృషిచేసి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు.అంజన్న సేవలో తరించడం, స్వామివారికి, దీక్షాపరులకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి పెద్ద జయంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దీక్షాపరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తహసిల్దార్ లను కలిసిన ఎంప్లాయిస్ జెయింట్ యాక్షన్ కమిటీ

**సూర్య కరీంనగర్**



తెలంగాణ కరీంనగర్ ఎంప్లాయిస్ జెయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టినటువంటి పట్టణ తహసిల్దార్ ఈ నరేందర్, కరీంనగర్ రూరల్ తాసిల్దార్ రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉద్యోగుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు ప్రభుత్వం నుంచి రావలసిన ఐదు డిఏలు ఎంప్లాయిస్ హెల్త్ కార్డు పెండింగ్ బిల్లులు జిల్లా ట్రెజరీల ద్వారా ఎంప్లాయిస్ బిల్స్ సిపిఎస్ రద్దు అంశం పి ఆర్ సి ఇటీవలే ఏర్పాటైన ఎంప్లాయిస్ సమస్యల సాధన కోసం ఏర్పాటుచేసిన కమిటీ గౌరవ నవీన్ మిట్టల్ చైర్మన్ తో రాష్ట్ర జేఏసీ నేతలు మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు చర్చల వివరాలను కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ తో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దారం శ్రీనివాస్ రెడ్డి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ కన్వీనర్ మడిపల్లి కాళీ చరణ్ టి ఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు గూడ ప్రభాకర్ రెడ్డి సర్దార్ హరిమేందర్ సింగ్ లవ కుమార్ మారుపాక రాజేష్ భరద్వాజ్ సుమంత్ రావు వాస్తవికు కామ్రుద్దీన్ పత్తం శ్రీనివాస్ రాజు మోయిజు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ కి ఘన నివాళులు

**సూర్య జమ్మికుంట**




జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి ని జరిపారు 40 సంవత్సరాల వయసులో ప్రధానమంత్రి అయిన రాజీవ్ గాంధీ దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాలకు కోట్లాది రూపాయల నిధులు కేటాయించి ఆధునిక భారతదేశానికి పునాది వేశాడని తెలిపారు శ్రీలంక కు చెందిన తమిళ తీవ్రవాదులు ఎల్టిటిఈ చేసిన మానవ బాంబు దాడిలో మరణించాడు అతని వర్ధంతి రోజున జాతీయ తీవ్రవాద వ్యతిరేక దినోత్సవం గా నిర్వహిస్తారు అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పరుశరామారావు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సదయ్య పిసిసి ప్రచార సభ్యులు సాయిని రవి ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కోటి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరరావు మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న పిడుగు భాగ్యక్క ముద్దమల్ల రవి మండ అశోక్ యోజన కాంగ్రెస్ నాయకులు పంజాల అజయ్ గౌడ్ పోతుల శ్రీనివాస్ ఎండి సంజు పార్లపల్లి నాగరాజు మైస మహేందర్ చిలువేరు రాజమౌళి తిరుపతి శ్రీనివాస్ ఆడెపు కిరణ్ దొడ్డే నవీన్ రాజ్ కుమార్ అశోక్ కలీం అనిల్ సుధాకర్ మొగిలి తదితరులు పాల్గొన్నారు

# బోరు మంజూరు చేసినందుకు బండి సంజయ్‌కు మా కృతజ్ఞతలు.....

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలోని రంగసా యిపల్లి గ్రామంలోని sc సంఘ భవనానికి నీటి కొరత ఉండటం వలన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి వర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. మండల నాయకులు మునిగంటి శ్రీనివాసాచారి రంగసాయిపల్లి గ్రామ బూత్ అధ్యక్షుడు మండల శేఖర్ వారితో నీటి సమస్యను విన్నవించుకోవడం జరిగింది ఎంపీ గారు వెంటనే స్పందించి బోరు బంజరు చేసినారు అందుకుగాను వారికి మా ప్రత్యేక ధన్యవాద ములు తెలియజేయుచున్నాము అలాగే బోరు మంజూరుకు కృషిచేసిన మాజీ మండలాధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుచున్నాము ఇట్టి బోరు మంజూరు కొరకు సహకరించిన మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మరియు శక్తి కేంద్రం ఇంచార్జ్ కట్ట రవీందర్ గారికి కృతజ్ఞతలు తెలుపుచున్నాము మరియు సీనియర్ నాయకులు అంజి బాబు గారు కూడా ఇట్టి కార్యక్రమానికి సహకరించినారు ఎస్సీ సంఘ భవనంలో బోరు వేయడం వలన నీరు పుష్కలంగా రావడం వలన కాలనీవాసులు మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు సంతోషంతో హర్షం వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో రంగసాయిపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ కార్యకర్తలు బసవని శేఖర్ కాలనీవాసులు చిలుముల అంజయ్య చిలుముల రాజయ్య చిలుముల శేఖర్ పాల్గొన్నారు.



# పేకాటరాయుళ్ల అరెస్టు

**- 3.65 లక్షల నగదు, 14 సెల్ ఫోన్లు స్వాధీనం**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ పరిధిలో పేకాట స్థావరంపై కరీంనగర్ రూరల్ పోలీసులు దాడి చేసి 13 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ. 3,65,760/- నగదు మరియు 14 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కరీంనగర్ రూరల్ ఏఎస్పి శ్రీ శుభం ప్రకాష్ . ఆదేశాల మేరకు, కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి , కొత్తపల్లి ఏఎస్ఐ ఎం. పోచయ్య, సిబ్బందితో కలిసి రేకుర్తిలోని ఒక ఇంటిలో పేకాట జరుగుతుందనే సమాచారం మేరకు బుధవారం దాడులు నిర్వహించారు.

వారిపై కేసు నమోదు చేసి, నోటీసులు జారీ చేయబడినవి. తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో చార్జిషీటు దాఖలు చేయబడుతుందని రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# లోక్ అదాలత్‌లో రాజీ కేసుల పరిష్కారాన్ని కోరిన పోలీస్ కమిషనర్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా ప్రిన్సిపల్ మరి యు సెషన్స్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. శివకుమార్‌ను బుధవారం నాడు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 14వ తేదీన జరగనున్న లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న రాజీపడే కేసులను కోర్టుల వారీగా పరిష్కరించాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, జడ్జి ఎస్. శివకుమార్‌ను కోరారు.లోక్ అదాలత్ సన్నద్ధతలో భాగంగా, కోర్టు ఆవరణలోని మీటింగ్ హాలులో సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సెక్రటరీ శ్రీ వెంకటేష్ ఆధ్వర్యంలో కమిషనరేట్‌లోని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓ.లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్‌లో ఉండి, రాజీపడిన కేసుల వివరాలను చర్చించారు. కక్షిదారులు మరియు ఫిర్యాదుదారులు రాజీపడే కేసులను రానున్న లోక్ అదాలత్‌లో పరిష్కరించేలా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ డి. ప్రీతీ, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ బి. రాజేశ్వర్, ఏసీపీ వెంకట్ స్వామి, ఇన్‌స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్, సృజన్ రెడ్డి, ఖరీముల్లా ఖాన్, సంతోష్ కుమార్, సునీల్ కుమార్, ఇతర ఎస్సైలు, పోలీస్ ఉన్నతాధికారులు మరియు కోర్ట్ డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య విద్యపై ఎన్.సి.సి క్యాడేట్లకు అవగాహన

**సూర్య, హుజురాబాద్ రూరల్:**




హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్.సి.సి విద్యార్థులకు ఆరోగ్య విద్యపై అవగాహన కార్యక్రమం జరిగింది. గత కొన్ని రోజులుగా ఎన్.సి.సి క్యాడేట్లకు లీడర్ షిప్ క్యాంపు జరుగుతుంది. ఈ సందర్భంగా బుధవారం ఆరోగ్య విద్యపై జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ వారికి పలు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఉమెన్ ట్రాఫికింగ్, జెండర్ ఈక్వాలిటి, పిసిపిఎన్డిటి ఆక్ట్ ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య కార్యక్రమాల గురించి వివరించారు.

# రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు

**- ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు**

**సూర్య ముత్తారం**

రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించిన ముత్తార ం మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు. భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భం గా ముత్తారం మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఏలువాక కొము రయ్య, డైరెక్టర్లు లింగా రావు, అల్గం పాపయ్య, ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, పింగిలి రవీందర్ రెడ్డి, కుక్కల చందు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ఆర్జీల క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

## సీసీఎల్ఎ ఐ.ఏ.ఎస్ మకరంద్

**సూర్య రుద్రంగి**

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ చట్టం అమలులో భాగంగా రుద్రంగి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీల పరిష్కార విధానాన్ని సీసీఎల్ఎ(చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) ఐఏఎస్ మకరంద్ బుధవారం పరిశీలించారు. ఐఏఎస్ మకరంద్‌ను రెవెన్యూ అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మండల రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి భూ



భారతి రెవెన్యూ సదస్సులో స్వీకరించిన ఆర్జీల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని ఆదికారులను ఆదేశించారు. ఆర్ఓఆర్ చట్టం ప్రకారం ఆర్జీలను క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని అధికారులకు సుచనలు, సలహాలు చేశారు. రైతులకు వారి భూములపై పూర్తి హక్కులను కల్పించేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, పైలెట్ ప్రాజెక్టు ఇంచార్జులు భూపతి, షరీఫ్, డీటి మనోహర్, ఆర్ ఐ శ్యామ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే చోట కలిసిన ఐదు తరాల కుటుంబ సభ్యులు

**సూర్య, వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలోని తునికి వారి కుటుంబ సభ్యులు తునికి వారి కుటుంబ ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఐదు తరాల కుటుంభం సభ్యులు ఒకే చోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. వారి కుటంబ సభ్యులతో రోజంతా సంతోషంగా గడిపారు. ఈ సందర్భ కుటుంబ పెద్ద తునికి రాజయ్య ఎల్లవ్వ కుమారుడు మాట్లాడుతూ నాలుగు ఐదు తరాల కుటుంబ సభ్యులమంతా ఒకే చోట కలవడం చాల సంతోషంగా ఉందన్నారు. మా చిన్న నాటి నుండి రుద్రవరం గ్రామంలోనే నివాసమున్నామని కానీ మధ్యమానేరు జలాశయం ద్వారా రుద్రవరం నుండి వెళ్ళిపోవాల్సి వచ్చిందని గుర్తుచేసుకున్నారు. కాల క్రమేణా కుటుంబ సభ్యులు ఒక్కొక్కరిగా దూరమయ్యామని సిద్ధిపేట హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో స్థిరనివాసం ఏర్పరుచుకున్నారని ఆవేదన చెందారు. కానీ ఈ రోజు అందరం ఒకే చోట చేరి పండగ వాతావరణంలో కుటుంబ సభ్యులతో గడపడం చాల అదృష్టంగా భావిస్తున్నాం అన్నారు. ఐదు తరాల కుటంబ సభ్యులు ఒకే చోట కలిసి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారని చెప్పవచ్చు ఇలాంటి కార్యక్రమాలు కుటుంబ కలహాలను, మనస్పర్థల ను తొలగించి బంధువుల్లో ప్రేమను ఆప్యాయతను పెంచుతాయని వారు అన్నారు.

## గంభీరావుపేటలోఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

**- రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి**
**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్**

**సూర్య, గంభీరావుపేట**



దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీనేనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పాపా గారి రాజు గౌడ్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి శంకర్, ఏఎంసి డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, గ్రామ శాఖ అధ్యక్షులు కూడెల్లి లక్ష్మణ్, ఒరగంటి నర్సింలు, మహేందర్, మోహన్ నాయక్, ప్రసాద్ రావు,రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ గౌడ్, జంగం రాజులు, అక్క పెల్లి బాలయ్య, జంగా కాశి రాములు, నక్క ప్రశాంత్, లక్కం నాంపల్లి, బాబు, బంగ్ల రాజు గౌడ్, టేకుమల్ల ప్రవీణ్, ఏగదండి వినోద్, బంటు ప్రసాద్, భరిగల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలి

**సూర్య చందుర్తి**

హింధూ ఏక్త యాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన పత్రికముకం గా మాట్లాడుతూ నేడు హనుమాన్ జయంతి సంద ర్భంగా కరీంనగర్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయా లని కోరారు. హిందువులు ఐక్యంగా ఉండాలని కోరుతూ నేడు జరగబోయే హిందూ ఏక్తా యాత్రకు హిందూ అభిమానులు, బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

## రాజీవ్ గాంధీ సేవలు దేశానికే ఆదర్శం

**- రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలలో కాంగ్రెస్ శ్రేణులు**

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను బుధవారం రోజున మండల కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి డైరెక్టర్ ఇందూరు మధు, మర్రి కృష్ణ, నాయకులు పులి సత్యం, దారం రామచంద్రం, బ్యాంకు తిరుపతి,దేవుడు మల్లేశం, మర్రి లక్ష్మన్, శ్రీనివాస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ డిపో మేనేజర్‌కి వినతి పత్రం

**- అందజేసిన కొడిమ్యాల మండల రైతు ఐక్య వేదిక అధ్యక్షులు**

**సూర్య కొడిమ్యాల**



వేములవాడ నుండి జగిత్యాల వరకు నడిపే బస్సులు వయా కొడిమ్యాల అంగడి బజార్ వరకు నడపాలని బుధవారం కొడిమ్యాల మండల రైతు ఐక్య వేదిక అధ్యక్షులు ఏలేటి నరసింహారెడ్డి వేములవాడ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు ప్రయాణికుల సౌకర్యర్థం నిర్ణయం తీసుకోగలరని కోరడం జరిగింది అని అలాగే వేములవాడ నుండి నేరుగా నల్లగొండ, చెప్యాల వయా రామకిష్టాపురం నుండి కొడిమ్యాల మాడల్ స్కూల్ వరకు బస్సు నడిపితే విద్యార్థులకు ఉద్యోగులకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని విరందరని దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన బస్సు సౌకర్యం కల్పించాలని కొడిమ్యాల మండల ప్రజల సౌకర్యర్థం కోరడమైనది అని తెలిపారు.

**- రాచకొండ చందు, కొడిమ్యాల**



కొడిమ్యాల అంగడి బజార్ వరకు బస్సు సౌకర్యం కల్పిస్తే మండల ప్రజలకు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగ ఉంటుంది అని ఒకప్పటి కన్న ఇపుడు రోడ్డు కూడా వెడల్పు చేయడంతో ఎంతో మెరుగ్గా ఉందని అందరి సౌకర్యర్థం డిపో మేనేజర్ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు.

**- బొల్లాడి మధుసుధన్, గ్రామం రామకిష్టపురం**



వేములవాడ డిపో బస్సులు ఒకటి లేదా రెండు చెప్యాల వయా రామకిష్టపురం నుండి కొడిమ్యాల మీదుగా నడిపితే ప్రజలకు ఎంతో సౌకర్యంగ ఉంటుంది బస్సులు అందుబాటులో లేక స్కూల్ కి వెళ్లే విద్యార్థులు ప్రైవేట్ వాహనాలు ఆశ్రయించల్సిన పరిస్థితి ఉందని తెలియజేశారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు

**సూర్య బోయినపల్లి**

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించి అనంతరం పండ్ల పంపిణి చేసిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.

## రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని రైతులకు రాయితీపై జీలుగ విత్తనాలు అందజేస్తున్నామని మండల వ్యవసాయాధికారి సందీప్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని మర్తనపేట, వట్టిమల్ల (గొల్లపల్లి)లో విశ్వ దర్శిని, శ్రీ కృష్ణ గ్రామ మహిళ సంఘాల ఆధ్వర్యంలో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు 30 కిలోల జీలుగ విత్తనాల బ్యాగును ప్రభుత్వం రాయితీపై అందిస్తుందన్నారు. రైతులు విత్తనాలను తీసుకువెళ్లాలని సూచించారు.పచ్చి రొట్ట వాడకం ద్వారా భూసారం పెరగడమే కాకుండా నేలలో సూక్ష్మ జీవుల అభివృద్ధి జరిగి నేల గుల్లబారి పంటకు బలమైన వేరు వ్యవస్థ ఏర్పడి అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ వరలక్ష్మి, ఐకేపి ఏపిఎం రాకేష్, ఏఈవో హేమాజీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లత, మాజీ సర్పంచ్ వంశీ, నాయకులు రామచంద్రం గౌడ్, ఐదరి శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో అపూర్వ విద్యార్థుల ఆనందం వర్ణరహితం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలోని పురగిర క్షత్రియ పెటిక కళ్యాణ మండపంలో బుధవారం రోజున జరిగిన పోతరాజు శ్రీకాంత్ మనీషా వివాహ వేడుకలో నూతన వదువరుల చిన్ననాటి గురువులు రాచర్ల రాజు, లింగాల లింగయ్యలతో చందుర్తి మండల కేంద్రంలోని వాణి విద్యాలయం అపూర్వ విద్యార్థులు కలిసి పాల్గోని నూతన వధూవరులను ఆశీర్వదించారు. 15 సంవత్సరాల తరువాత గురువులు తోటి విద్యార్థులు కలువడం సంతోషంతో విద్యార్థుల ఉపాధ్యాయుల ఆనందం అంత ఇంత కాదు వర్ణారహితంగా చెప్పవచ్చు చిన్ననాటి జ్ఞాపకాలు చెప్పుకుంటూ ఆనందబాస్మలు కురిపించారు.గంట పాటు స్కూల్ వాతావరణన్ని అశ్వాదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేష్, ఆంజనేయులు, రమేష్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిబంధనలు సరికాదు

**సూర్య చందుర్తి**



ఇందిరమ్మ ఇండ్లకు షరతులతో కూడిన నిబంధనలు లేకుండా అర్హులైన పేదవారికి ఇండ్లు అందించాలని చందుర్తి గ్రామ మాజీ ఉపసర్పంచ్ సిర్రం తిరుపతి కోరారు. ఈ సందర్భంగా బుధవారం చందుర్తి తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. లబ్ధిదారులకు అందించిన ఇండ్ల మంజూరి పత్రంలో నిబంధనలు విధిస్తూ అధికారులు అందించడం సరికాదు నిబంధనలు లేకుండా లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకొనుటకు అవకాశం ఇవ్వాలని అన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మందాల లింబయ్య, ప్రభాకర్ రెడ్డి, అజీమ్ పాషా, పాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్, ప్రదీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, ప్రకాష్, లింబయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.